WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక



నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జూలై 9, 2024 | సంపుటి - 20 | సంచిక 299 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# గాడి తప్పిన అంగన్వాడీలు

- రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో టీచర్లు, హెల్పర్ల ఖాళీలు
- చాలా చోట్ల ఆహారం వడ్డింపునకే పరిమితం
- చాలా చోట్ల పూర్వ ప్రాథమిక విద్యకు 'మంగళం'






మంథని 12వ అంగన్వాడీ కేంద్రంలో హల్పర్ లేక గిన్నెలు కడుగుతున్న టీచర్

రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వేల సంఖ్యలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీలు ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఖాళీలు ఎప్పుడు భర్తీ చేస్తారనేది స్పష్టత లేదు. దీంతో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి అవరోధం ఏర్పడుతోంది.

**కొట్టె రవీందర్,**
**పెద్దపల్లి ప్రతినిధి( నినాదం)**

రాష్ట్రంలో 149 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 35700 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. కాగా వేల సంఖ్యలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా కేంద్రాల నిర్వహణ గాడి తప్పింది. మాతా, శిశు సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు కావడం లేదు.

**వేల సంఖ్యలో ఖాళీలు:**

రాష్ట్రంలో 3989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం అప్గ్రేడ్ చేసింది. దీంతో ప్రతి అంగన్వాడి కేంద్రంలో హెల్పర్లను నియమించాల్సి ఉంది. అలాగే 65 సంవత్సరాలు నిండిన టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వం ఈనెల ఒకటో తేదీ నుంచి విధులకు దూరం చేసింది. ఈ కారణంతో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే 496 టీచర్లు, హెల్పర్లు పదవి విరమణ పొందగా, రాష్ట్రవ్యాప్తంగా రెండు వేల పై గా పోస్టులు ఇలా ఖాళీ అయ్యాయి. అలాగే గతంలో టీచర్లకు సూపర్వైజర్లుగా, హెల్పర్లకు టీచర్ గా పదోన్నతి కల్పిం చారు. కొందరు చనిపోవడం, స్వచ్ఛంద పదవీ విరమణలతో ఏర్పడిన ఖాళీలు కలిపి వేల సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. మొత్తంగా 8-10 వేల దాకా హెల్పర్లు, టీచర్ల కొరత ఏర్పడినట్లు తెలుస్తోంది.

**కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తం:**

రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, హెల్పర్లు ఖాళీలతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. చిన్నారులు, బాలింతలు గర్భిణీల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. టీచర్లు లేనిచోట పూర్వ ప్రాథమిక విద్య అమలుకు నోచుకోవడం లేదు.

▶▶2లో..

## పెద్ద ఎత్తున నామినేటెడ్ పోస్టుల భర్తీ

- వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం
- టీఎస్ఐఐసీ చైర్పర్సన్గా జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డి
- అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్గా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య
- మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్గా ఈరవత్రి అనీల్



**హైదరాబాద్, నినాదం:**
ఎంతో కాలంగా ఊరిస్తూ వస్తున్న కార్పొరేషన్ల పదవులను కాంగ్రెస్ సర్కార్ ఎట్టకేలకు భర్తీచేసింది. పలు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# బరితెగింపు మళ్లీ కొనసాగింపు

పెద్దపల్లి దాటి కరీంనగర్లో దొరికి
రంగాకు షాకిచ్చిన పోలీసులు
చివరి క్షణంలో విరమించుకున్న బిల్లా

### సుల్తానాబాద్ లో 50 మందితో నైటంతా పెట్రోలింగ్

### జిల్లాలో ఆగని బియ్యం దొంగల దందా

**పెద్దపల్లి రూరల్, జూలై8(నినాదం):**

జిల్లా కొత్త కలెక్టర్ ప్రోత్సాహంతో డిఎస్ఓ ప్రేంకుమార్ రేషన్ అక్రమ రవాణా పట్ల ఎంత కఠినంగా వ్యవహరించినా బిల్లా రంగాలు తమ దందాను పూర్తిగా ఆపటం లేదు. గత నెలలో జరిగిన పరిణామాల దృష్ట్యా ఓ కొత్త వ్యూహాన్ని ఏర్పరుచుకున్నారు. ఇక పై బాహాటంగా దంపులు ఏర్పాటు చేయకుండా వారి కొన్ని నిర్ణీత నివాసాల్లోనే నిల్వల్ని ఏర్పాటు చేసుకుంటున్నారు.

02



### కరీంనగర్లో భారీగా పిడిఎస్ రైస్ పట్టివేత

452 క్వింటాళ్ల బియ్యం, రెండు లారీలు స్వాధీనం

**కరీంనగర్, నినాదం:**
అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీలను కరీంనగర్ తిమ్మాపూర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా దేవునిపల్లికి చెందిన గురువయ్య అనే వ్యక్తి లబ్ధిదారుల నుండి రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని నరసింహులపేట గ్రామ శివారులో దంప్ చేసాడు. ఆపై రెండు లారీల్లో సిద్దిపేటకు తరలిస్తుండగా రేణికుంట టోల్ ప్లజా వద్ద ఆదివారం రాత్రి పట్టుకున్నారు. రూ 11,30,750/-విలువగల 452.30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపర్చుకున్నారు. పై విషయాన్ని సంబంధిత సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించి వారి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసారు.సదరు బియ్యం, వాహనాలు,డ్రైవర్లతో సహా నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉక్రెయిన్పై రష్యా భీకర దాడులు

పలు నగరాలపై పెద్ద ఎత్తున క్షిపణి దాడులు
చిన్నపిల్లల ఆసుపత్రిపై బాంబుల దాడి
20 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు

**కీవ్ :** ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులతో విరుచుకుపడుతోంది. కీవ్ సహా ఆ దేశవ్యాప్తంగా పలు నగరాలపై పెద్ద ఎత్తున క్షిపణులు ప్రయోగించింది. ఈ దాడుల్లో 20 మంది వరకు మృతి చెందారు. 50 మందికి పైగా గాయపడినట్లు అధికారులు వెల్లడిరచారు. కీవ్లో ఉన్న హాస్పిటల్ ఓఖ్మాత్డిత్.. ఇది దేశంలోని అతిపెద్ద చిన్నారుల ఆసుపత్రి. దీనిపైనా కూడా రష్యా దాడులు చేసింది. నాలుగు నెలల వ్యవధిలో రాజధానిపై జరిగిన దాడులలో ఇదే అతిపెద్దది.

# మావోయిస్టు కొరియర్ల వేట



### అనుమానితులపై గురిపెట్టిన పోలీసులు

- మీడియాపైనా ఖాకీల డేగకన్ను

పోలీసుల వద్ద జాబితా సిద్ధం • కొరియర్ల గుండెల్లో గుబులు

**కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఛత్తీస్గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల నిర్మూలనకు నడుం బిగించిన భద్రతా బలగాలు కొరియర్ల వేట ప్రారంభించాయి. మరోవైపు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) రంగంలోకి దిగింది. దీంతో కొరియర్ల గుండెల్లో గుబులు మొదలైంది.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (నినాదం)**

ఏజెన్సీలో ఏయే రంగాల వారు మావోయిస్టులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నారనే కోణంలో ఆరా తీస్తున్న దండకారణ్య భద్రతా బలగాలు ఏజెన్సీలో కొందరు పాత్రికేయులపైన అనుమానంతో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మీడియా మిత్రులు కేవలం మావోయిస్టులు ఇచ్చే సమాచారం వార్తలుగా ప్రజెంట్ చేయడానికే పరిమితమైనారా లేక వారితో సంబంధాలు పెట్టుకొని అవసరమైన మేరకు సహాయ సహకారాలు అందిస్తున్నారా అనే కోణంలో ఆరా తీస్తున్నట్లు సమాచారం. మావోయిస్టులతో సంబంధాలు కలిగిన వారు ఏ రంగం వారైనప్పటికీ

తరువాయి2లో..

# మావోయిస్టు నేత హుస్సేన్ అరెస్ట్

### ఉపా చట్టం ప్రకారం కేసు నమోదు



**రామకృష్ణాపూర్, జూలై8,(నినాదం):**

సింగరేణి ప్రాంతంలో సికాస కు ఆద్యుడిగా పిలవబడే మహమ్మద్ హుస్సేన్ ను పోలీసులు అరెస్టు చేశారు. కొంతకాలంగా కోల్ బెల్టు ప్రాంతంలో మళ్లీ సికాస(సింగరేణి కార్మిక సమాఖ్య) భావజాలాన్ని నింపుతున్నాడన్న ఆరోపణపై 73 ఏళ్ల హుస్సేన్ ను సోమవారం అదుపులోకి తీసుకొని ఉపా చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. హుస్సేన్ అరెస్టును మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ లు ధృవీకరించారు.వారు మీడియాకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. గత రెండు నెలల నుండి మావోయిస్టు బావాజలన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశం తో పాటు సి కా స పునర్నిర్మాణం కొరకు మావోయిస్టుపార్టీ సానుభూతి పరులు కోల్ బెల్ట్ ఏరియాలో కరపత్రాలు విడుదల చేస్తున్నారని, దీనిపై పూర్తిస్థాయి

తరువాయి2లో..



## ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటన

22వ వార్షిక సమ్మిట్లో పాల్గొననున్న ప్రధాని
రష్యా చేరుకున్న ప్రధాని మోడీ

02

**న్యూఢిల్లీ,జూలై8(నినాదం):**

ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా ముందుగా రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ నిర్వహించే 22వ వార్షిక సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కు ఇతరు అగ్రదేశాలు కూడా ప్రతినిథ్యం వహిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ద్వైపాక్షిక సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ తరువాత తొలిసారి ఆస్ట్రియా పర్యటన చేపట్టనున్నారు ప్రధాని మోదీ. ఇంధనం, దేశభద్రత, వాణిజ్యం, పెట్టుబడులు ఆకర్షణ, ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటకంతో పాటు ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రెండు దేశాల పరస్పర సహాయ సహకారాలపై దృష్టిపెట్టనున్నారు. గత పదేళ్లలో భారత్, రష్యా మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఇండియా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు పీఎం మోదీ.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను తన స్నేహితుడిగా అభివర్ణించారు ప్రధాని మోదీ. ఆయనతో భేటీ నేపథ్యంలో ప్రపంచంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు.

# యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

### అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు

- ఐఎస్బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు
- విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖులలకు సూచన
- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్



రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు.

**హైదరాబాద్,జూలై8(నినాదం):**

వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశ మయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

02

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు

మౌలిక సదుపాయాలపై ఫార్మా కంపెనీలకు బాధ్యతలు

కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి దామోదర చర్చలు

**హైదరాబాద్ :** ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలకు ఫార్మా కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశం నిర్వహించారు.

# మావోయిస్టు కొరియర్ల వేట

మొదటిపేజీ తరువాయి



వారి ప్రవర్తన ప్రత్యేకంగా ఉంటుందని, వారిలో ఒక ధీమా కనిపిస్తుందని ఓ పోలీసు అధికారి చెప్పడం గమనార్హం. మావోయిస్టు కొరియర్ల ఆట కట్టించే పనిలో భాగంగా నిఘావర్గాల సమాచారంతో ఇటీవల సీజీ నుంచి వచ్చిన పోలీసులు చర్ల మండలంలో ఐదుగురు వ్యక్తులను తమ వెంట తీసుకెళ్ళిన సంఘటనతో మావోయిస్టు కొరియర్ల గుండెల్లో గుబులు మొదలై ఉంటుందని నిఘావర్గాలు అంచనా వేస్తున్నాయి. కొరియర్లుగా అనుమానిస్తున్న వారిపై ఇప్పటికే పోలీసు నిఘావర్గాలు డేగకన్ను వేసి ఉంచారు. వారు ఎవరిని కలుస్తున్నారు లేదా వారిని ఎవరెవరు కలుస్తున్నారు అనేది ఎప్పటికపుడు సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టులను నిర్మూలించాలంటే ముందుగా కొరియర్ వ్యవస్థ లేకుండా చేయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకే కొరొయర్లపై దృష్టిపెట్టారు. తొందరపడి యాక్షన్‌లోకి దిగకుండా కొరియర్లలో మార్పు తీసుకరావడం కోసం నయానభయాన ముందు ప్రయత్నాలు ప్రారంభించారు. ఏ విధంగా మావోయిస్టులకు సహకరించ వద్దని పోలీసులు పదేపదే మీడియా ద్వారా కొరియర్లకు హెచ్చరికలు చేస్తున్నారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఫలితంగా కొందరు కొరియర్లలో స్పష్టమైన మార్పు వచ్చినట్లు నిఘావర్గాలు భావిస్తున్నట్లుగా సమాచారం. అత్యాశ లేదా అవసరాల కోసం కొరియర్లుగా చేస్తున్న వారిపై నిఘావర్గాలు గురిపెట్టాయి. అందులో భాగంగా దండకారణ్యంతో సంబంధాలు కలిగిన వారిపై పోలీసులు ఓ కన్నేసి ఉంచారు. అనుమానితుల ప్రతీ కదలికపైనా రేయింబవళ్ళు నిఘా పెట్టారు. ఇదిలా ఉంటే కొందరు అటు మావోయిస్టులకు కొరియర్లుగా, ఇటు పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా డ్యూయల్ రోల్ పోషిస్తున్నట్లు అనుమానాలు లేకపోలేదు. అలాంటి వారికి చివరకు ఏ ముప్పు వస్తుందో అని వారి కుటుంబాలు భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ నిషేధిత మావోయిస్టుల నిర్మూళనకు అడుగులు వేస్తున్న పోలీసులు వారి వైపు అన్నిదారులు మూసివేసే పనిలో నిమగ్నమైనారు.

# బరితెగింపు మళ్లీ కొనసాగింపు

మొదటిపేజీ తరువాయి



పోలీసులు మినహా సివిల్ సప్లై అధికారులు రాలేని అర్ధరాత్రి సమయంలో మాత్రమే సరుకును తరలించేవిధంగా తగిన ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రత్యేకంగా ఓ 5 బొలేరో వాహణాలు కొనుగోలు చేసుకున్నారు. వాటిద్వారా రాత్రిపూట నేరుగా లారీల్లోకే లోడ్ చేసుకుని జిల్లాదాటేలా పక్కా ప్లాన్ రెడీ చేసుకున్నారు. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే ఇదంతా కేవలం ఒకే గంటలో పూర్తవుతుంది. వారి దందా యథావిధిగా కొనసాగుతుంది.

**50 మందితో ప్రత్యేక గస్తీ..**

పై కార్యాచరణసజావుగా సాగేందుకు గాను సుమారు 50 మందితో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటుచేస్తారు. వీరంతా ప్రధాన రహదారినుండి సరుకు ఉన్న చోట్ల వరకు దారిపొడవునా ఉంటారు.హెల్మెట్లు ధరించి మోటార్ సైకిళ్లపై చక్కర్లు కొడుతూ అనామకులుగా అక్కడక్కడ ఆగి అంతా గమనిస్తూ ఉంటారు. ఏదైనా అనుమానం వస్తే ఆరోజు ప్రోగ్రాంను వాయిదా వేసుకుంటారు. దీనిలో భాగంగానే సోమవారం దేవునిపల్లికి చెందిన బిల్లా సుల్తానాబాద్ తరలింపును వాయిదా వేసుకోగా,రంగా మాత్రం అతివిశ్వాసంతో పోయి కరీంనగర్ పోలీసులకు చిక్కాడు.జిల్లా సివిల్ సప్లై జిల్లా అధికారి పట్టుపదలని విక్రమార్కునిలా రాత్రింబవళ్లూ తనిఖీలు చేపడుతున్నా 450 క్వింటాళ్ల బియ్యం సరిహద్దు దాటిందంటే సదరు బిల్లా రంగాల నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతోంది. ఇప్పటికయినా ప్రభుత్వం అక్రమార్కుల ఉపాయాలకనుగునంగా చర్యలు చేపట్టి ప్రత్యేక ఫోర్స్ ఏర్పాటుచేయకపోతే దొంగల పాలవుతున్న పేదల బియ్యాన్ని సంరక్షించటం అనితర సాధ్యమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పెద్ద ఎత్తున నామినేటెడ్ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి

టీఎస్ఐఐసీ ఛైర్‌పర్సన్‌గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డిని నియమించింది. అదేవిధంగా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనీల్‌ను మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. మొత్తం 34 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జీవో విడుదల చేశారు. వీరంతా రెండేండ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. ఇందులో భాగంగా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అన్వేష్ రెడ్డి, ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కాసుల బాలరాజు,జంగా రాఘవరెడ్డి` ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ, మానాల మోహన్‌రెడ్డి` రాష్ట్ర సహకార సంఘం చైర్మన్, రాయల నాగేశ్వరరావు` గిడ్డంగుల సంస్థ చైర్మన్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్` ముదిరాజ్ కార్పొరేషన్, మెట్టు సాయికుమార్` మత్స్య సహకార సమాఖ్య రియాజ్` గ్రంథాలయ పరిషత్, పొదెం వీరయ్య` అటవీ అభివృద్ధి సంస్థ, కాల్వ సుజాత` ఆర్యవైశ్య కార్పొరేషన్, గురునాథ్ రెడ్డి` పోలీసు హౌసింగ్ కార్పొరేషన్,గిరిధర్ రెడ్డి` సెట్విన్ చైర్మన్, జనక్ ప్రసాద్` కనీస వేతనాల అడ్వైజరీ బోర్డ్,విజయ బాబు` వ్యవసాయాభివృద్ధి కార్పొరేషన్,రాయుడు సత్యనారాయణ` హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అనితా ప్రకాశ్ రెడ్డి` ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, మన్నె సతీశ్ కుమార్` టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జబ్బార్` మైనార్టీ ్గ, నాన్స్ కార్పొరేషన్, అలేఖ్య పుంజాల` సంగీత నాటక అకాడమీ.ఈరవత్రి అనీల్` మైనింగ్ కార్పొరేషన్, పల్లా నర్సింహారెడ్డి` అర్బన్ డెవలప్‌మెంట్, ఇనగాల వెంకట్రామిరెడ్డి` కుడా చైర్మన్,నరేందర్ రెడ్డి` శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ,పటేల్ రమేశ్ రెడ్డి` స్టేట్ టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంఏ ఫహీమ్` తెలంగాణ ఫుడ్స్బండారు శోభారాణి` ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,ఎం. వీరయ్య` వికలాంగుల కార్పొరేషన్, కే.శివసేనా రెడ్డి` స్పోర్ట్స్ అథారిటీ,ఎన్. ప్రీతమ్` షెడ్యూల్డ్ క్యాస్ట్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,నూతి శ్రీకాంత్` బీసీ కోఆపరేటివ్ ్గ, నాన్స్ కార్పొరేషన్, బెల్లయ్య నాయక్` ఎస్టీ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కే. తిరుపతి` గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్, జే. జైపాల్` వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థలకు చైర్మన్లుగా నియమితులయ్యారు.



# గాడి తప్పిన అంగన్వాడీలు



జాదరావుపేటలో చిన్నారులకు బోధిస్తున్న హెల్పర్ నజీమా

మొదటిపేజీ తరువాయి

గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య సలహాలు అందడం లేదు. ఆరోగ్య, పోషణ, పరిశుభ్రత,సంరక్షణపై సలహాలు, సూచనలు కరవవుతున్నాయి. హెల్పర్లు కేవలం కేంద్రానికి వచ్చిన 3-6 ఏళ్ల చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు భోజనం వడ్డిస్తున్నారు. ఇక హెల్పర్లు లేని చోట టీచర్లు ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఫ్రిస్కూల్ నిర్వహణ తోపాటు వంటలు చేసి వడ్డించడంతో పాటు గిన్నెలు కూడా కడగాల్సి వస్తుంది. కొందరు టీచర్లు ఈ పని చేయలేక అనధికారికంగా మహిళలను నియమించుకుంటున్నారు.

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని 12వ అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్ పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో అక్కడ పని చేసే టీచర్ రాధాబాయి హెల్పర్ విధులు కూడా తానే నిర్వర్తిస్తూ వంట చేయడంతో పాటు గిన్నెలు కడుగుతున్నారు. ఈ అంగన్వాడీ కేంద్రంలో 3-6 ఏళ్లలోపు చిన్నారులు ఏడుగురు, ఇద్దరు బాలింతలు నమోదు అయ్యారు. హెల్పర్ లేక టీచర్ ద్విపాత్రాభినయం చేయాల్సి వస్తోంది.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం జాదరావుపేట అంగన్వాడి కేంద్రంలో టీచర్ పోస్టు నాలుగేళ్లుగా ఖాళీగా ఉంది. దీంతో ఇక్కడ హెల్పర్ నజీమా అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. టీచర్ గా, హెల్పర్ గా రెండు బాధ్యతలు తానే నిర్వర్తిస్తున్నారు. దీనివల్ల అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో ఇబ్బందులు తప్పడం లేదు. ఏదైనా కారణంతో ఆమె విధులకు గైర్హాజరైతే సెంటర్ మూతపడే పరిస్థితి నెలకొన్నది.

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో అంగన్వాడి టీచర్, హెల్పర్ 65 ఏళ్ల వయస్సు నిబంధనతో విధులకు దూరమయ్యారు. దీంతో అక్కడ సెంటర్ మూతపడింది. కొంతమంది పిల్లలు ప్రైవేట్ స్కూల్ కి వెళ్తుండగా, మరి కొంతమంది ఇళ్ల వద్దే ఉంటున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వల్లెంకుంట ఒకటో సెంటర్లో హెల్పర్, టీచర్ 65 ఏళ్లు నిండడంతో విధులకు దూరమయ్యారు. దీంతో రెండో సెంటర్ ను ఇక్కడికి షిఫ్ట్ చేశారు. ఇలాంటి పరిస్థితి చాలా చోట్ల నెలకొన్నది. అధికారులు సర్దుబాటు చేయలేక సతమతమవుతున్నారు. అలాగే టీచర్లు హెల్పర్లు ఒక్కొక్కరు ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో అనారోగ్యం, ఇతర కారణాలతో విధులకు దూరమైతే మూతపడే పరిస్థితి నెలకొన్నది. టీచర్లు లేని చోట పక్క కేంద్రాల టీచర్లు ఇంచార్జ్ బాధ్యతలు తీసుకునేందుకు కొందరు అంగీకరించడం లేదు. మదన బాధ్యతలు తమ వాళ్ళ కాదంటున్నారు.

**ఖాళీల భర్తీ ఎప్పుడో?**

ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు, హెల్పర్ల ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి పైదృష్టి సారించిన ప్రభుత్వం ఈనెల నుంచి అంగన్వాడీలను పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఇప్పటికే కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాలకు సంబంధించి అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఏకరూప దుస్తులు కూడా ఇవ్వాలని నిర్ణయించారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు,హెల్పర్ల కొరత మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. టీచర్ల కొరతతో పూర్వ ప్రాథమిక విద్య అమలు మిధ్యగా మారుతోంది. మరోవైపు మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు నర్సరీ నుంచి యూకేజీ వరకు ఆంగ్లం మాధ్యమంలో బోధించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రైవేటుకు దీటుగా మార్చాలని నిర్ణయించింది. అయితే అంగన్వాడి సెంటర్లలో వేల సంఖ్యలో టీచర్ల ఖాళీల నేపథ్యంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం అసాధ్యమే. అంగన్వాడి కేంద్రాల బలోపేతం ఖాళీల భర్తీ తోనే ముడిపడి ఉంది. అప్పటి దాకా అంగన్వాడి కేంద్రాల నిర్వహణ కు ఇబ్బందులు అనివార్యమే. కాగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు జిల్లాల వారీగా ఖాళీల వివరాలు ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

# యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ



ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్‌స్టలెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

**ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు**

గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల పూర్వ వైభవానికి సామాజిక బాధ్యతగా ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను విరివిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ప్రాధాన్యత రంగాలైన పేషెంట్ కేర్, శానిటేషన్, డైట్, బయో ? మెడికల్ వేస్టేజ్, డ్రిరకింగ్ వాటర్ సప్లైలతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి అవసరమైన సిబ్బంది, విద్య, వైద్య రంగాలతో పాటు గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ లాంటి అంశాలలో ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ ఫండ్స్‌ను అందించాలని కోరారు. మంత్రి విజ్ఞప్తి మేరకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల బలోపేతానికి ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ విధులను విడుదల చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. రాష్ట్రంలోని 12 ప్రముఖ ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఈ వారంలో ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులను స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ప్రాధాన్యత కలిగిన అంశాలపై టెక్నికల్‌గా నివేదికను సమర్పిస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన, నాణ్యమైన, మెరుగైన సేవలను అందించేందుకు, మౌలిక సదుపాయాలు, మానవ వనరుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల సూపరిండెంట్లను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

# ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటన

మొదటిపేజీ తరువాయి

అలాగే రష్యా - భారత్?లో మరింత అభివృద్ధి జరిగేలా, శక్తివంతమైన భారతీయ సమాజాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించేలా కూడా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ఆస్ట్రియాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్ డెర్ బెల్లెన్, ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌లను కలిసే అవకాశం ఉంది. ఆస్ట్రియా, భారత్ కు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామి అని తనకు పూర్తి నమ్మకం ఉందని పీఎం మోదీ ధీమా వ్యక్తం చేశారు. అనేక దేశాల భాగస్వామ్యాలను గుర్తించి తమతో ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి అని చెప్పుకొచ్చారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా అనేక కొత్త ఆవిష్కరణలు, సాంకేతికత రంగాలలో అభివృద్ధి చెందేందుకు కలసి లాభదాయకమైన పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి భేటీ కానున్నట్లు తెలుస్తోంది. భారతీయుల వృత్తినైపుణ్యానికి తగిన ప్రధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు ప్రధాని మోదీ.

# రష్యా చేరుకున్న ప్రధాని మోడీకి ఘన స్వాగతం

**ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మోడీ యత్నం**

మాస్కో:

ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరం ్గాటైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ`పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. చెన్నై`వ్లాడివోస్టాక్ కారిడార్‌లో పెట్టుబడి ప్రణాళిక కూడా సిద్ధంగా ఉంది. రష్యా పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో సమావేశం కానున్నారు. భారతీయ సమాజాన్ని కూడా కలవనున్నారు.

# మావోయిస్టు నేత హుస్సేన్ అరెస్టు

మొదటిపేజీ తరువాయి



విచారణ కొరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్(ఐజి)ఆదేశాల మేరకు మంచిర్యాల రిసిపి ఎగ్గడి బాస్కర్ ఆద్వర్యంలో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఈ రోజు కొందరు వ్యక్తులు మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాలలో తిరుగుతున్నారన్న సమాచారం మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ. రవి కుమార్ ఆదేశాల మేరకు తాము పెట్రోలింగ్ నిర్వహించామని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు . ఈ సమయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్కే 1 మెయిన్ రోడ్డు వద్ద ఒక వ్యక్తి నల్లటి బ్యాగు భుజానికి వేసుకొని కనిపించాడని, అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా అతడు అక్కడినుండి పారిపోయేందుకు ప్రయత్నించాడని వారు తెలిపారు. సిబ్బంది అతని ఆపి బ్యాగులో వెతకగా అతనిని ఆపి పట్టుకొని అతని ఆ బ్యాగులో వెతకగా మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు బ్యాగులో ఉన్నాయన్నారు. వెంటనే బెల్లంపల్లి ఏసీపికి సమాచారం ఇవ్వగా ఏసిపి వచ్చి అతన్ని విచారించారని చెప్పారు.ఈ విచారణలో తన పేరు మహ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ మావోయిస్టునని, జమ్మికుంట నివసిస్తానని చెప్పినట్లు వారు వివరించారు. పంచనామ నిర్వహించి అతని బ్యాగులో ఉన్న మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు మరియు సెల్ ఫోన్ అతని వద్ద నుండి సీజ్ చేసి అతన్ని కస్టడీకి తీసుకోవడం జరిగిందన్నారు.

**హుస్సేన్ నేపథ్యం.**

మహ్మద్ హుస్సేన్ (సుధాకర్,రమాకాంత్ ) 1978 నుండి 1981 వరకు మందమర్రి లోని కళ్యాణి ఖని వన్ మైన్ జనరల్ మాజ్దూర్ గా పనిచేసి మావోయిస్టు భావజాలాలకి ఆకర్షితుడై సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి మావోయిస్టు పార్టీలో చేరి వివిధ హోదాలలో పనిచేస్తూ ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్ గా ఎదిగాడని వారు తెలిపారు.. ఇతను సికాస వ్యవస్థాపక సభ్యుడిగా సి. కా. స సి ఓ గా పనిచేసినాడని, ఆ క్రమంలో ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లో సుమారు 28 క్రిమినల్ కేసులు నమోదయి గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడన్నారు. చివరిసారిగా 2009లో ఝార్ఖండ్ రాష్ట్రంలో బొకారో జిల్లాలో అరెస్టై 2013 వరకు జైలు జీవితం గడిపి బయటకు వచ్చాడన్నారు. ఇతనికి మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ చంద్రన్న మరియు బండి ప్రకాష్ (ప్రబాత్) లు డబ్బులు పంపించి కోల్బెల్ట్ ఏరియాలో సికాస పునర్నిర్మాణానికి కృషి చేయవలసిందిగా ఆదేశించారన్నారు. అందులో భాగంగానే 2020 సంవత్సరం నవంబర్ లో క్యాతనపల్లి గ్రామానికి చెందిన గురజాల రవీందర్ ఇంటిలో సి సి మెంబర్స్ వారణాసి సుబ్రహ్మణ్యం మరియు వారణాసి విజయలక్ష్మి మరికొంత మంది తో సమావేశమై ,ఆ సమావేశంలోని తీర్మణాలకు అనుగుణంగా మహ్మద్ హుస్సేన్ కోల్ బెల్ట్ ఏరియాలో సి కా స పునర్నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆధారాలు లభించాయని , ఇక ఇతని పై గతంలోనే కేసులు నమోదైన ఉన్నాయని , క్రైం నంబర్ 55 /2021 లో 120.120 బి, రెడ్ విత్ 34 ఐపిసి, సెక్షన్ 10.13.18.18(బి ) యుఎపి యాక్ట్ రామకృష్ణాపూర్ లో నిందితుడుగా ఉన్నాడని వారు వివరించారు.

**జమ్మికుంటలో అదుపులోకి...**

కాగా మహమ్మద్ హుస్సేన్ ను సోమవారం తెల్లవారుజామునే జమ్మికుంటలోను ఆయన ఇంటి నుండి కొంతమంది కిడ్నాప్ చేసినట్లుగా మీడియాలో వార్తలు వచ్చాయి. తెల్లవారుజామునే ఈ వార్త రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఓ వైపు హుస్సేన్ కి ఏమన్నా జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అంటూ బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఐతే గతంలో ఇదే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురజాల రవీందర్రావును ఇదే సెక్షన్ పై అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. కాగా దశాబ్ద కాలానికి పైగా జైలు జీవితం గడిపి ఇప్పుడు చాలా సంవత్సరాలుగా సాధారణ జీవితం గడుపుతున్న హుస్సేన్ అరెస్టుపై రాజకీయ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక హుస్సేన్ ను ఎవరు కిడ్నాప్ చేశారనే అంశం రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించగా., మధ్యాహ్నం తర్వాత మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు వార్తలు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం హుస్సేన్ అరెస్టును పోలీసులు ధృవీకరించారు.

# పదవులు ముఖ్యం కాదు ప్రజల సంక్షేమమే ముఖ్యం

- ఆవగింజంత అవినీతి మచ్చ మరక లేని కుటుంబం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నాయకుడిగా గుర్తింపు
- కులమతాలకతీతంగా, పార్టీలకతీతంగా సహాయం
- వెలిచాలా రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్):** మా కుటుంబం, మా నాన్న నీతి, నిజాయతీ, నిబద్ధతకు మారుపేరనే సంగతి కరీంనగర్‌లో ఎవర్నడిగినా చెప్తారు. కరోనా సమయంలో ప్రభుత్వానికి కోటి రూపాయల విరాళంతో పాటు పెద్దఎత్తున మాస్కులు, శానిటైజర్లు ఎవరిచార్రో కేటీఆర్‌ను అడుగు. అతనే చెబుతాడు నీకు వెలిచాల రాజేందర్ అని. తెలంగాణ ఉద్యమంలో వేలాది మందికి సాయం చేసిందెవరని వెళ్లి కేసీఆర్‌ను అడుగు. ఆయనే చెబుతాడు నీకు వెలిచాల రాజేందర్‌రావు అని డి.శంకర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు మా నాన్నతో పాటు మా కుటుంబం మొత్తం మద్దతు ఇచ్చాం, ఆయన ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ముద్దసాని కంకయ్య అర్బన్ బ్యాంక్ ఛైర్మన్‌గా చేశారు. మాతో నడిచిన వారికి అన్నివేళలా అండగా నిలబడిన చరిత్ర మాది. నీ రాజకీయ ప్రవేశం ఎలా మొదలైందో, నీకు ఎవరు మద్దతిచ్చారో ముందు అది తెలుసుకో. కేవలం మా ప్రచారంలో పాల్గొన్నావని గుర్తించి మరీ నీకు సపోర్ట్ చేశాము అది మా సిన్సియారిటీ. ఆ రోజు నీకు మేము అండగా నిలబడక పోతే ఇవాళ నువ్వు ఎక్కడ ఉండేవాడివో ఆలోచించుకో. నువ్వు ఎప్పుడైనా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నావా. కనీసం జై తెలంగాణ అని గుండె లోతులోంచి అన్నావా మంత్రి పొన్నంతో పాటు నీకు గతంలో సహకరించిన వారిని వెన్నుపోటు పొడిచిన ద్రోహివి నువ్వు. కరీంనగర్ ప్రజల సేవలో, వారికి ఉపాధి కల్పించడంలో, అభివృద్ధి పనులు చేయడంలో, అనుచరులకు సాయమందించడంలో, ప్రజల పట్ల ఉదారంగా ఉండటంలో మా నిజాయతీని, చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరు. కరీంనగర్‌లోనే పెద్ద శ్రీమంతుడు కావాలనేది నీ సింగిల్ పాయింట్ ఎజెండాగా కనిపిస్తోంది. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న అనకొండను తరిమికొట్టాలని ఇప్పటికే ప్రజలు భావిస్తున్నారు. దీన్ని నువ్వు జీర్ణించుకోలేక పోతున్నావు. గోనె ప్రకాశరావు వంటి నిజాయతీపరుడు కూడా ఈ సమస్యపై గళమెత్తాడంటేనే అర్థమవుతోంది. మీ సొంత పార్టీ సహచరులు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, కార్పొరేటర్ సోహన్ సింగ్ ఇదే సమస్యను చాలాసార్లు లేవనెత్తారు. నా జీవితంలో నేనెప్పుడూ స్నేహితుడిని గాని భాగస్వామిని కోల్పోలేదు. వాళ్లంతా నాతోనే ఉన్నారు. నేను పొందే ప్రతి సాయం మళ్లీ అదే రీతిలో వారికి చేస్తాను. నేను ఇప్పటివరకు దీన్ని కొనసాగించా. ఇకముందు కూడా కొనసాగిస్తా. నాపై తప్పుడు ఆరోపణలతో నీ పరువు నువ్వు తీసుకోకు అన్నారు.

## ఎన్నికల్లో ఇవిఎంల ట్యాంపరింగ్

- ఫలితాలపై అనేక అనుమానాలు ఉన్నాయి
- మాజీ డిప్యూటి సిఎం నారాయణస్వామి విమర్శలు

**చిత్తూరు:** ఎన్నికల ఫలితాలు, ఇవిఎం ట్యాంపరింగ్‌లపై అనేక అనుమానాలు ఉన్నాయని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుపై మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. జగన్ మంచి చేసినా ఎలా ఓడిపోయారు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. ఎన్నికలు ఎలా జరిగాయో.. ఎలా టాపరింగ్ జరిగిందో.. కూటమి పార్టీ ఎలా గెలిచిందో అనేది దేశమంతా కోడ్కై కూస్తోందన్నారు. అన్ని విషయాలు త్వరలోనే బయటపడతాయని అన్నారు. తప్పు చేస్తే తనను అయినా సరే జైల్లో పెట్టి నిలదీయాలని.. అంతేకానీ వైసీపీకి ఓట్లు వేశారన్న పేదలపై కక్ష కట్టా ద్దన్నారు. వైసీపీ నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీలను ఇతర లీడర్లను కాల్చి పడేయాలని.. ఇలా చేస్తే భవిష్యత్తులో వారికి ఎదురే ఉండదని.. ఇష్టం వచ్చి నట్లు దేశంలోనూ, రాష్ట్రంలోనూ పాలించుకోవచ్చంటూర్ అయ్యారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా పోటీ చేయవచ్చని..

ఎవరైనా ఎవరికైనా ఓటు వేయవచ్చన్నారు. అంతమాత్రాన టీడీపీకి ఓటు వేయలేదనే నెపంతో గ్రామాల్లో ఆందోళనలు సృష్టించి దాడి చేసి ఇల్లును ధ్వంసం చేయడం చూస్తుంటే ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి పేదవారు ఓటు వేయడమే శాపంగా మారినట్లుందన్నారు. 'ఇటీవల జరిగిన ఎన్నికల్లో వీరేరు ఎలా గెలిచారో దేశ ప్రజలందరికీ తెలుసు. ఇకనైనా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలుపై దాడిని ఆపండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. గ్రామాల్లో వైఎస్ఆర్‌సీపీ సానుభూతిపరులపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు' అంటూ మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టిటిడిని అడ్డం పెట్టుకుని ఎన్నికల విరాళాలు

### ధర్మారెడ్డి, భూమనలపై సిఎస్‌కు ఫిర్యాదు



**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) మాజీ ఈవో ధర్మారెడ్డి, మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై సీఎస్ నీరబ్‌కు మార్‌కు తెదేపా నేతలు కొందరు చేశారు. వైకాపాకు లబ్ధి చేకూర్చేందుకు ధర్మారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారని, సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై సీబీసీఐడీ లేదా విజిలెన్స్ శాఖతో విచారణ జరిపించి అక్రమాలను వెలికి తీయాలని కోరారు. నియమాలకు విరుద్ధంగా ఐఏఎస్ అధికారిని కాకుండా ధర్మారెడ్డిని జేఈవోగా తర్వాత ఈవోగా అప్పటి జగన్ సర్కార్ నియమించిందని తెదేపా నేతలు ఆరోపించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునే బడా పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో తనకున్న పరిచయాలను ధర్మారెడ్డి దుర్వినియోగం చేస్తూ ఎన్నికల సమయంలో వైకాపాకు విరాళాల సేకరణకు మార్గంగా మార్చుకున్నారని విమర్శించారు. తిరుమలలో అతిథిగృహాలకు కేటా యించే భూముల్లో కూడా ధర్మారెడ్డి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించలేదని మండిపడ్డారు. ధర్మారెడ్డి మొబైల్ ఫోన్ కాల్ డేటాను పరిశీలిస్తే క్రిమినల్ కేసుల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కాపాడేందుకు దిల్లీలో ఆయన రాజకీయ ప్రమేయం, కుతంత్రాలు స్పష్టంగా తేటతెల్లమవుతాయని లేఖలో పేర్కొన్నారు.

# అన్యాయాన్ని సహించేది లేదు

### నేను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం జరగదు - ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే



**వర్లీ:** ముంబైలోని వర్లీ ప్రాంతంలో ఆదివారం జరిగిన ఘోర బీఎండబ్ల్యూ కారు ప్రమాదంపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో హిట్ అండ్ రన్ ఘటనలు పెరిగిపోవడం పట్ల సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. హిట్ అండ్ రన్ నేరస్థులను సహించేది లేదని అన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ధనవంతులైనా, రాజకీయ నాయకులు, వారి పిల్లలు అయినా అన్యాయాన్ని సహించనని తెలిపారు. హిట్ అండ్ రన్ నేరస్థులకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాలను, కఠిన శిక్షలను అమలు చేస్తోందని షిండే ట్వీట్‌లో పేర్కొన్నారు.'సాధారణ ప్రజల జీవితాలు మాకు విలువైనవి. ఈ కేసులను అత్యంత సీరియస్‌గా తీసుకుని.. న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర పోలీసు శాఖను నేను ఆదేశించాను.' రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని షిండే చెప్పారు. బాధితులకు, వారి కుటుంబాలకు తన ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా.. ఆదివారం తెల్లవారుజామున 5.20 గంటలకు ముంబైలోని వర్లీ ప్రాంతంలో మరో హిట్ అండ్ రన్ కేసు వెలుగులోకి వచ్చింది. శివసేన షిండే వర్గానికి చెందిన ఓ నాయకుడి కుమారుడు మిహిర్ షా తన బిఎమ్‌డబ్ల్యూ కారుతో బైక్‌పై వెళ్తున్న దంపతులను ఢీకొట్టడంతో దానిపై ప్రయాణిస్తున్న మహిళ మృతి చెందింది. ఆ కారు మహిళను 2 కిలోమీటర్లకు పైగా ఈడ్చుకెళ్లిందని పోలీసులు తెలిపారు. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మరోవైపు.. ఈరోజు (సోమవారం) తెల్లవారుజామున వేగంగా వస్తున్న కారు స్కూటర్‌ను ఢీకొట్టడంతో డ్యూటీలో ఉన్న పూణే పోలీస్ కానిస్టేబుల్ మరణించాడు.

# మణిపూర్‌లో మరోమారు రాహుల్ పర్యటన

### *శరణార్థి శిబిరాల్లో బాధితులకు పరామర్శ*



**ఇంఫాల్:** మణిపూర్‌లోని జిరిబం, చురచంద్‌పూర్ జిల్లాలలోని పునరావాస శిబిరాలను లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం సందర్శించి అక్కడ తలదాచుకున్న నిర్వాసితులతో మాట్లాడారు. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన జాతుల మధ్య ఘర్షణలలో ఇప్పటి వరకు 200 మంది మరణించగా నిర్వాసితులైన పౌరులు సహాయ శిబిరాలలో తలదాచు కున్నారు. మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచు కున్న తర్వాత ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టమొదటిసారి సంక్షుభిత రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు. ఘర్షణలు ప్రారంభమైన తర్వాత రాహుల్ గాంధీ మణిపూర్‌ను సందర్శించడం ఇది మూడవసారి. ఈ ఏడాది జనవరిలో రాహుల్ తన భారత్ జోడో న్యాయ యాత్రను మణిపూర్ నుంచే మొదలు పెట్టడం విశేషం. తన తాజా పర్యటనలో రాహుల్ మొదగటా జిరిబం హయ్యర్ సెకండరీ స్కూలులో నెలకొల్పిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితిని, తమ అనుభవాలను జిరిబంలో నిర్వాసితులు రాహుల్ గాంధీకి వివరించినట్లు మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కీషం మేఘచంద్ర విలేకరులకు తెలిపారు. వారికి అవసరాలు ఏమిటో కూడా రాహుల్ నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి కాని, ముఖ్యమంత్రి కాని తమ వద్దకు రాలేదని ఒక బాలిక రాహుల్‌కు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఆ బాలిక రాహుల్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. జిరిబంలో రాహుల్ గాంధీని కలుసుకునేందుకు వేలాది మంది తరలివచ్చారని, రాహుల్‌కు తమ కష్టాలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారని మేఘచంద్ర తెలిపారు. జిరిబం నుంచి అస్సాంలోని సిల్చర్ వీరీదుగా రోడ్డు మార్గంలో ఇంఫాల్ విమానాశ్రయం చేరుకున్న రాహుల్ చురచంద్‌పూర్ ఇజిల్లాలోని తుయిబాంగ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. అక్కడ కూడా ఆయన నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలకు మద్దతు ఇవ్వడంతోపాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేయడమే రాహుల్ గాంధీ పర్యటన లక్షమని మేఘచంద్ర తెలిపారు. ఇటీవల జరిగిన ఘర్షణలలో తీవ్రంగా నష్టపోయిన బాధితుల సమస్యలను తెలుసుకోవడం పట్ల కాంగ్రెస్ చూపుతున్న చిత్తశుద్ధికి ఈ పర్యటనే నిదర్శనమని ఆయన అన్నారు. మణిపూర్‌లో గత ఏడాది మే నెలలో మైతీ, కుకీ జాతుల మధ్య ప్రారంభమైన హింసాత్మక ఘర్షణలలో 200 మందికిపైగా ఇరుపక్షాల ప్రజలు మరణించారు.


बैंक ऑफ इंडिया Bank of India BOI

**రికవరీ శాఖ**
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004.
ఫోన్: 040-23322861, 23315574, ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

**SARFAESI యాక్ట్, 2002 మరియు అందులో పొందుపరచిన నియమముల క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టగా, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క క్రింద తెలిపిన ఖాతాలో రుణ బకాయిల వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా/భౌతికంగా క్రింద తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకొని ఉన్నారు మరియు అట్టి ఆస్తులు **"అక్కడ ఏమున్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏదైతే ఉన్నదో అది మొత్తం"** పద్ధతిపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి. 1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను విడిగా సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీల వారి వ్యవ ప్రయాసాల మేరకు లేదా ఇందుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి గల కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదైన వ్యవహరించిన యెడల బ్యాంక్ వారు బాధ్యులు కారు మరియు అది వారి సొంత బాధ్యతపై ఆధారపడి ఉంటుంది. 3) ఆస్తిపై బిడ్డు విజేత తాము చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో తాము కోట్ చేసిన ఆఖరి బిడ్డు మొత్తము మరియు వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను) చెల్లించవలసియుండును. 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులు సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే సొంత బాధ్యతపై విచారించుకొని సంతృప్తి చెందవలెను.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు, రుణగ్రహీత/హామీదారులు/రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద) |
|---|---|
| 1. | **కూకట్‌పల్లి బ్రాంచ్: 1. శ్రీమతి బి. అరుణ, భర్త: బి. ఏడుకొండల శ్రీనివాస్,** ఇం.నెం. 1-59/12/3, మసీద్ బండ, కొండాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500084. **2. శ్రీ బి. ఏడుకొండల శ్రీనివాస్, తండ్రి: బి. వెంకటేశ్వర్లు,** నివాసం: ఇం.నెం. 1-59/12/3, మసీద్ బండ, కొండాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500084. **బకాయి మొత్తం: రూ. 33,35,446 +** 31.10.2021 నుండి @ 7.75% చొప్పున నెలవారి వడ్డీతో కలుపుకొని ఖర్చులు, ఇతర అనుషంగిక ఖర్చులు అదనము. **డిమాండ్ నోటీసు తేది: 01.11.2019, స్వాధీనతా తేది: 29.12.2021. బ్యాంకు వారిచే విక్రయించుటబడు చార్జ్ చేయబడిన స్థిరాస్తుల వివరాలు:** షెడ్యూల్-ఎ: **శ్రీమతి బి. అరుణ పేరున ఉండి** రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి, శేరిలింగంపల్లి మం॥, కొండాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 167లోని ప్లాట్ నెం. 18లో నిర్మించబడిన **"ఏడుకొండల శ్రీనివాస్ రెసిడెన్సీ"** అనే భవన సముదాయములో 35 చ॥గ॥ల విస్తీర్ణము భూమి అవిభాజ్యవాటాతో (మొత్తం భూమి 284 చ॥గ॥ల నుండి) పాటు 1120 చ॥అ॥ల (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా కలుపుకొని) బిల్టప్ ఏరియా కలిగిన 5వ అంతస్తులోని (పెంట్ హౌస్-పి1) ఫ్లాట్ నెం. 501 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, **పడమర:** ఖాళీ ప్రదేశం. **దాక్యుమెంట్ నెం. 14099/2018, తేది: 24.08.2018, ఎస్ఆర్ఓ పేరు:** రంగారెడ్డి జిల్లా. **ఆస్తి ఐడి: BKID000862400003. గూగుల్ పిన్: 17.463470, 78.341335. తాజా వాల్యుయేషన్ ప్రకారం: శ్రీమతి బి. అరుణ పేరున ఉండి** రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి, శేరిలింగంపల్లి మం॥, కొండాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 167లోని ప్లాట్ నెం. 18లో నిర్మించబడిన **"ఏడుకొండల శ్రీనివాస్ రెసిడెన్సీ"** అనే భవన సముదాయములో 35 చ॥గ॥ల విస్తీర్ణము భూమి అవిభాజ్యవాటాతో పాటు 735.21 చ॥అ॥ల (122.53 చ॥అ॥ల కామన్ ఏరియాలు మరియు (20%) ప్లింత్ ఏరియాలు కలుపుకొని); సేల్ డీడ్ ప్రకారం 1120 చ॥అ॥ల బిల్టప్ ఏరియా మరియు ఒక కార్‌పార్కింగ్ కలిగిన 5వ అంతస్తులోని (పెంట్ హౌస్-పి1) ఫ్లాట్ నెం. 501 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| | **అమ్మకం తేది & సమయం: 25.07.2024 ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 5.00గం. వరకు (అమ్మకము ముగిసేంతవరకు బహుళ పొడిగింపులతో)** |
| | **స్వాధీనత రకము: భౌతికముగా, రిజర్వు ధర: రూ. 32.85 లక్షలు, బయానా: రూ. 3.50 లక్షలు, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 0.50 లక్షలు** |
| 2. | **సిద్దిపేట్ బ్రాంచ్: శ్రీ రచ్చ తారక ప్రభు,** ఫ్లాట్ నెం. 305, 3వ అంతస్తు, రాధాకృష్ణ రెసిడెన్సీ, బాలాగౌడ్ నగర్, సిద్దిపేట్, సిద్దిపేట్ జిల్లా-502103 (రుణగ్రహీత-తనఖాదారు) **బకాయి మొత్తం రూ. 13,20,412.96 +** 28.02.2023 నుండి @ 9.05% చొప్పున నెలవారి వడ్డీతో కలుపుకొని ఖర్చులు, ఇతర అనుషంగిక ఖర్చులు అదనము. **డిమాండ్ నోటీసు తేది: 24.08.2023, స్వాధీనతా తేది: 07.12.2023. బ్యాంకు వారిచే విక్రయించుటబడు చార్జ్ చేయబడిన స్థిరాస్తుల వివరాలు:** షెడ్యూల్-ఎ: (ఏదైనా వ్యత్యాసం (ఏదైనా ఉంటే) దాక్యుమెంట్ ప్రకారం ఆస్తి షెడ్యూల్ వ్రాయాలి). **శ్రీ రచ్చ తారక ప్రభు పేరున ఉండి** సిద్దిపేట్ జిల్లా అధికార పరిధిలో సిద్దిపేట్, ప్రశాంత్ నగర్‌లోని సర్వే నెం. 1859/1/2లో నిర్మించబడిన రాధాకృష్ణ రెసిడెన్సీ నందు మొత్తం భూమి నుండి 47.77 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా, 1096.00 చ॥అ॥ల విస్తీర్ణము గల 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 305 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** లిఫ్ట్ మరియు స్టెయిర్ కేస్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** 6 అడుగుల వెడల్పు కారిడార్, **దాక్యుమెంట్ నెం. 827/2017, తేది: 24.03.2017, ఎస్ఆర్ఓ పేరు:** సిద్దిపేట్, ఎంఓడి **దాక్యుమెంట్ నెం. 1828/2017, తేది: 24.03.2017. ఆస్తి ఐడి: BKID000572100003. గూగుల్ పిన్: 18.101560, 78.835375.** |
| | **అమ్మకం తేది & సమయం: 09.08.2024 ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 5.00గం. వరకు (అమ్మకము ముగిసేంతవరకు బహుళ పొడిగింపులతో)** |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయ, రిజర్వు ధర: రూ. 34.92 లక్షలు, బయానా: రూ. 3.50 లక్షలు, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 0.50 లక్షలు** |

**నియమ నిబంధనలు:** 1) ఆస్తి వివరముల కొరకు https://ibapi.in/Sale_info_Home.aspx#"ను దర్శించండి. 2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://www.mstcecommerce.com/ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ప్రక్రియ ద్వారా మాత్రమే నిర్వహించబడును. 3) ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి ఎంఎస్‌టిసి గ్లోబల్ ఇఎండి వ్యాలెట్‌కు డిపాజిట్ చేయబడును. 4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడెంత నగదు కలిగియుండవలెను. 5) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను. 6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofindia.co.in ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. 7) అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/ లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును. 8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి. 9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.

**గమనిక: గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.**

తేది: 08.07.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా


## షెడ్యూల్ ప్రకారమే తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు



హైదరాబాద్: తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు ఉంటాయని పేర్కొంది. ఇటీవలే టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. టెట్‌కు, డీఎస్సీకి భిన్నమైన సిలబస్ ఉండటంతో చదవడానికి సమయం సరిపోవడం లేదని పలువురు అభ్యర్థులు సోమవారం ఉదయం లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి యత్నించారు. ఈ నేపథ్యంలోనే డీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదని ప్రకటన వెలువడటం గమనార్హం.

## నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్

### *మాజీ ఎంపి కెవిపి ప్రశంసలు*



**అమరావతి:** ఎదుటి వ్యక్తితో పని చేయించుకోవడంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిలో ఒక ప్రత్యేకత ఉండేదని ఆయన సన్నిహిత మిత్రుడు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ 75వ జయంతి కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీ రామచంద్ర రావు మాట్లా డుతూ... వైఎస్ ఒక్కసారి నమ్మాడంటే.. ఆ నాయకుడికి అండగా నిలబడేవారన్నారు. ఆ నాడు హైదరాబాద్‌లో పి.జనార్దన్‌రెడ్డికి, విజయవాడలో వంగవీటి మోహన్‌రంగాలకు వైఎస్ కీలక బాధ్యతలు అప్పగించారని తెలిపారు. అయితే పార్టీలోని చాలా మంది దీనిని వ్యతిరేకించినా.. వైఎస్ఆర్ మాత్రం వారి పక్షానే నిలబడ్డారని గుర్తు చేశారు. వంగవీటి మోహన్ రంగా సైతం అనంతరం కాంగ్రెస్ పార్టీని ఎంతో బలోపేతం చేశారన్నారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి వంగవీటి రంగానే కారణంగా నిలిచారని కేవీపీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## పౌరసరఫరాల్లో భారీ అక్రమాలు

### *ప్రత్యేక దృష్టి సారించినట్లు నాదెండ్ల వెల్లడి*



**విజయవాడ:** పౌరసరఫరాల శాఖలో అవినీతి, అక్రమాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అవి నీతిపై దృష్ట ఇపెట్టామని, అక్రమాలు బయటపడుతున్నా యని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు అందించిన రేషన్ సరకుల్లో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతి తెలుసుకుని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇటీవల ఆకస్మిక తనిఖీలతో అధికారులను పరుగులు పెట్టించిన మంత్రి.. ప్రజలకు ఇచ్చే పంచదార, కందిపప్పు, నూనె వంటి ప్యాకెట్ల తూకంలో తేడాలు గుర్తించి పంపిణీని ఆపేశారు. తూకం తేడాలపై సంబంధింత అధికారులు, డీలర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఆయన రాష్ట్రంలోని బియ్యం, కంది పప్పు, పంచదార వ్యాపారులతో ధరల నియంత్రణపై సమావేశం నిర్వహిం చారు. వారికి సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులు గురించి అడిగి తెలుసు కున్నారు. బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలపై ఆరా తీశారు. మార్కె ట్‌లో ధరల స్థిరీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించారు. అనంతరం ప్రజలకు నిత్యావసరాలు అందుబాటులో ఉండే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వైఎస్‌కు తగిన తనయ షర్మిల

- వైఎస్ హుందా రాజకీయాలు నడిపేవారు
- నిత్యం నవ్వుతూ..విమర్శలను సైతం స్వీకరించేవారు
- జయంతి సభలో సిపిఐ నేత నారాయన కితాబు



**గుంటూరు:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి షర్మిల తగిన తనయ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ కితాబు ఇచ్చారు. వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఆమె ఇలా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలన్న తర్వాత అనేక కష్టాలు, ఇబ్బందులుంటాయని.. వాటిని ఎదుర్కొని నిలబడాలంటూ ఈ సందర్భంగా వైఎస్ షర్మిలకు ధైర్య వచనాలు చెప్పారు. జులై 8వ తేదీ వైఎస్ఆర్ జయంతి. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్ఆర్ జయంతి వేడుక కార్యక్రమాన్ని భారీ ఎత్తున వైయస్ షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి, ఉండవల్లి అరుణ్ కుమార్, పల్లంరాజు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. వైఎస్ విజయమ్మ కూడా పాల్గొన్నారు. వీరంతా వైఎస్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నేత కె. నారాయణ మాట్లాడుతూ... వైఎస్ రాజశేఖరరెడ్డి నిగర్వి అని అన్నారు. విమర్శలను సైతం ఆహ్వానించే తత్వం అయినదని తెలిపారు. వైఎస్ఆర్ నిత్యం పంచె కట్టులో ఉండేవారన్నారు. ఓసారి పంచె కట్టు గురించి అడిగితే.. ఆయన నవ్వుతూ.. నాకు సంప్రదాయమంటూ వైఎస్ఆర్ సమాధానం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. అయితే రాజకీయాల్లో తాను, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్ సమకాలీకులమన్నారు. నాటి నుంచి తమ మధ్య ఛలోక్తులు, సరదా సంభాషణలుండేవని తెలిపారు. పేదలు కష్టం కానీ వస్తే.. వారికి సాయం చేయకుండా వెనక్కి పంపే వారు కాదని వైఎస్ఆర్‌లోని సహజ గుణాన్ని ఈ సందర్భంగా కె.నారాయణ వివరించారు. అయితే వైఎస్ఆర్ మరణంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిందంటూ కుండ బద్దలు కొట్టారు. వైఎస్ఆర్ ఉండి ఉంటే.. నేడు తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఇక్కడకు వచ్చేవాడే కాదని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు.. బీఆర్ఎస్ పార్టీ సైతం ఉండేది కాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అందరం కలిసి ఉండేవాళ్లమని చెప్పారు. వైఎస్ఆర్, తాను ఎప్పుడైనా ఎదురుపడితే.. తన విమర్శలను సద్విమర్శలుగా తీసుకొని.. వాటి గురించి అడిగేవారన్నారు. అలాగే తమ మధ్య ఎప్పుడూ రాజకీయంగా విబేధాలే కానీ.. వ్యక్తిగతంగా తామంతా బాగానే ఉండేవాళ్లమన్నారు. ఇక వైఎస్ఆర్ ఎన్నో కష్టాలు పడి.. ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని వివరించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అప్పటి నేతలు చాలా మంది వైఎస్ఆర్‌ను పలు రకాలుగా ఇబ్బందులు గురి చేశారన్నారు. ఈ రోజు జరిగిన వైఎస్ఆర్ జయంతి కార్యక్రమానికి తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణతోపాటు వివిధ పార్టీల నేతలు, ఆయన అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా వైఎస్ రాజశేఖరరెడ్డి అంచలంచలుగా ఎదిగిన తీరు, ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన పథకాలు, తీసుకున్న కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా పలువురు నేతలు గుర్తు చేసుకున్నారు. మరోవైపు వైఎస్ షర్మిల ఏర్పాటు చేసిన ఈ జయంతి కార్యక్రమానికి వైసీపీలోని కీలక నేతలంతా దూరంగా ఉన్నారు.

## సంపాదకీయం

# ఖరీదైన విద్యకు కళ్లెం వేయలేమా !

జాతీయ విద్యావిధానాం భ్రష్టుపట్టిందనడానికి ఇటీవలి నీట్ పరీక్షల గందరగోళమే నిదర్శనం. యధేచ్ఛగా పేపర్ల లీకేజీ వ్యవహారం విద్యార్థుల మనో స్థైర్యం దెబ్బతీసింది. ఇలా చేస్తే విదేశాల్లో కూడా మన పరువు పోతుంది. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పేపర్ల లీకేజీలఅఉ చాలానే జరిగాయి. వాటిని సమర్థించుకునే ప్రయత్నం మాత్రమే జరిగింది. నిజానికి ఇది దేశవ్యాప్త సమస్యగా మారింది. లీకేజీలను అరికట్టి అందుకు పాల్పడ్డ దగుల్బాజీలను కఠినంగా శిక్షించాలి. అలాగే ఇందుకోసం పార్ల మెంటులో కఠిన చట్టాలు తీసుకుని రావాల్సి ఉంది. ఇకపోతే దేశంలో విద్య కరీదైనదిగా మారింది. విదేవీ విద్య కూడా ఖరదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీ పడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించేలా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో పాటు, ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడిరపు దక్కడం లేదు. దేశాన్ని 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రధాని మోడీ ప్రకటించారు.. కానీ దేశం ఇంకా మూడు ట్రిలియన్ డాలర్ల మార్కె దాటలేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 83 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజులు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికితోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతం గా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. కరోనా తరవాత టిక్కెట్ల రేట్లు అందుబాటులోకి రాకుండా పోయాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు. ఈ క్రమంలో విదేశీ చదువుకు వెళ్లే విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పథకాలు రచించాలి. ఇక్కడ ఎలాగూ ఉద్యోగాలు, ఉపాధి దక్కడం లేదు..కనీసం విదేశాలకు వెళ్లే వారికి అయినా తోడ్పడితే అది దేశానికి మంచిది. దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో వడ్డీలు ఇవ్వాలి. అవికూడా నామమాత్రపు వడ్డీగా ఉండాలి. వడ్డీ లేకుండా ఇస్తే మరీ మంచిది. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మంచిది. బ్యాంకుల తీరు కూడా మారాల్సి ఉంది. ప్రజలకు ఉదారంగా రుణాలు ఇచ్చేలా చూడాలి.


# వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు

### ఆయన పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు అధికారం

### పార్టీకోసం కష్టపడ్డవారికి పదవులు ఇస్తున్నామన్న సిఎం

### ఆగస్ట్ 15 కల్లా రుణమాఫీ చేసి తీరుతామన్న భట్టి

### వైఎప్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళి



హైదరాబాద్: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని సెం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు నివాళి అర్పించారు. వైఎస్ విగ్రహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళుల ర్పించారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్‌లోని సిటీ సెంటర్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి, కేవీపీ రామచంద్రారవు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమాన్ని గుర్తు చేసేది వైఎస్సార్ పాలన అని, వైఎస్ ముద్ర పేదల గుండెల్లో బలంగా ఉందని, ఆరు గ్యారంటీలకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాదయాత్రతో గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇటీవల రాహుల్ గాంధీ పాదయాత్రతో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. రాహుల్‌ను ప్రధాని చేయాలని వైఎస్ఆర్ సంకల్పించారు. రాహుల్‌ను ప్రధానిని చేస్తేనే పేదలకు సంక్షేమం అందుతుంది. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే రాహుల్‌ను ప్రధానిని చేసే విధంగా మనం ముందుకెళ్లాలని అన్నారు. వైఎస్ఆర్ ఆశయం అంటే సంక్షేమం, అభివృద్ధి. మూసీ ప్రక్షాళన చేయాలనే ఆలోచన వైఎస్ఆర్ స్ఫూర్తితోనే ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన వారికి ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్లేవారు వైఎస్ వారసులు కాదు. పీసీసీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నా అని రేవంత్ తెలిపారు.దేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన లక్ష్యమని వైఎస్ అనేవారని, కాలం కాటువేసిందో, దురదృష్టం వెంటాడిరదో గానీ రాహుల్ ప్రధాని కాకముందే వైఎస్ చనిపోయారని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ పాదయాత్రకు స్ఫూర్తి వైఎస్ చేసిన పాదయాత్ర అని, రాహుల్ పాదయాత్ర కూడా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమని అన్నారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్ష నేతగా రాణిస్తున్నారని, ప్రధాని పదవికి రాహుల్ ఒక్క అడుగు దూరంలోనే అన్నారని, రాహుల్ ప్రధాని కావడం నేటి చారిత్రక అవసరమన్నారు. కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని, ఆయనను ప్రధాని చేయడానికి కృషి చేసేవారే వైఎస్ వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్ళేవారు వైఎస్ వారసులు కాదన్నారు. రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామన్నారు. ఒక్కరు కూడా పైరవీకారులు లేరని, ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా నడుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వైఎస్‌లాగా ప్రజల కోసం పని చేస్తామని తెలిపారు. వైఎస్ ప్రజల హృదయాల్లో ఉన్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదవాళ్ళు కలలో కూడా ఊహించని విధంగా సంక్షేమాన్ని పొందారని గుర్తుచేశారు. వైఎస్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. రాబోయే రెండు దశాబ్దాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోసం నాయకులందరం కలిసికట్టుగా ఉందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో భారీ చేరికలు జరుగుతున్నాయన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతామని తేల్చి చెప్పారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ పాత నాయకులందరూ పార్టీలోకి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## వేములవాడలో పెరిగిన రద్దీ

**వేములవాడ:** రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారంతో కావడంతో భక్తులు పోటెత్తారు. దీనికితోడు కోడెల పంపిణీ తిరిగి ప్రారంభమైంది. ఆరు నెలల క్రితం ఆగిపోయిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ప్రారంభించారు. 511 మంది రైతులకు రెండు కోడెల చొప్పున పంపిణీ చేశారు. కోడెలను ఇతరులకు అమ్మబోమని, తామే సాకి వ్యవసాయ పనులకు ఉపయోగించుకుంటామని రైతుల నుంచి అంగీకారపత్రం తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్దిదారుల ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లను అధికారులు సేకరించారు. తద్వారా ఎప్పటికప్పుడు కోడెల పరిక్షరణను పర్యవేక్షించనున్నారు. ఎములాడ రాజరాజేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు కోడె మొక్కులు చెల్లించుకుంటారు. అలా వచ్చిన కోడెలు, ఆవులను ఆలయ అధికారులు తిప్పాపూర్ గోశాలలో సంరక్షిస్తారు. వాటిని ఎప్పటికపుడు అన్నదాతలకు అందజేస్తుంటారు.

## బిఆర్‌ఎస్‌కు మరో షాక్ - కారు దిగిన ఎమ్మెల్సీ చల్లా

### సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. అలాగే ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా ఒకేసారి 'కారు' దిగేశారు. దీంతో పార్టీ నుంచి వెళ్లిపోయేవారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతూనే ఉంది. అటు కాంగ్రెస్‌లో చేరికలు పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా తాజాగా మరో ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌ను వీడటానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్సీ చల్లా భేటీ అయ్యారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సాగు నీరు అందించే నెట్టెంపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని సీఎంను ఎమ్మెల్సీ కోరారు. ఈ రోజు లేదా రేపు కాంగ్రెస్‌లో చల్లా చేరే అవకాశం ఉంది. అయితే ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటం తో ఏమీ చేయలేని స్థితిలో గులాబీ పార్టీ ఉండిపోయింది.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

### రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?

### ఫలించని దిద్దుబాటు చర్యలు

ముంబయి:

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.83.47కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్ట స్థాయికి పడిపోయి రూ.83.47 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్న ప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయంగా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికితోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారంపై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడిరది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొం టుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

## (ఆధ్యాత్మిక చింతన )

# మానసిక పరిపక్వత అవసరం!



కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ఇది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్ధంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్ష లు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు. అదొక మధురానుభూతి.

## డిఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలి

### స్కూల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన

హైదరాబాద్: తెలంగాణలో నిరుద్యోగుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. డీఎస్సీ రాతపరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేయాలంటూ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని నిరుద్యోగులు ముట్టడిరచారు. దీంతో లక్డీకాపూల్‌లోని ఆ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రోడ్డుపై బైఠాయించిన నిరుద్యోగులు తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన డీఎస్సీ అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ.. డీఎస్సీ, గ్రూప్‌`2కు సంబంధించి ఏది వాయిదా వేయాలో అధికారులు నిర్ణయిస్తారని పేర్కొన్నారు. అయితే గ్రూప్`2నే వాయిదా పడుతున్నట్లు అధికారులు మీడియాకు లీకులిచ్చారు.



## పుస్తక పఠనం మేధాసంపతిని పెంపొందిస్తుంది

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

**కుత్బుల్లాపూర్, జులై 8 (నినాదం న్యూస్)**

పుస్తక పటం చేయడం వలన మేధాసంపతి పెరగడంతో పాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను ప్రశ్నించి పోరాడే తత్వం కలుగుతుందని కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్‌లో నూతంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ నిర్మాణ దాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించుటకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రంధాలయాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ వజ్రం కంటే విలువైనది పుస్తకం అని, దైనందిక జీవితంలో విజ్ఞానంతో పాటు, మానసిక ప్రశాంతతను పొందేందుకు మంచి పుస్తక పఠనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, యేసురత్నం, ఇందిరా గౌడ్, విఠల్, బ్రహ్మానంద చారి, భద్రప్ప, జైహింద్ రాంబాబు, అనీల్, ఎస్ రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్.మహేందర్, స్వామి దాసు, ప్రభాకర్, నరేందర్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిరిడి హిల్స్ అధ్యక్షులు సిహెచ్.దాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి ఎం.శేషు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రికి వినతి

-మాజీ సర్పంచ్ మోత్యనాయక్

**కోడంగల్ జులై 8 నినాదం న్యూస్**



కోడంగల్ నియోజక వర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం బాపల్లి తాండ మాజీ సర్పంచ్ మోత్యనాయక్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. బాపల్లి తాండలో చాలా రోజుల నుంచి అనేక భూమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని రేవంత్ రెడ్డిని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. తమ పంచాయతీ పరిధిలోని అనంతపూర్ నుండి పాలబాయి తాండ వరకు బిటి రోడ్డు మంజూరు చేయించి,నిధులు కేటాయించాలని రేవంత్ రెడ్డిని కోరినట్లు మోత్యనాయక్ తెలిపారు.సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని,సంబంధిత అధికారులకు ఆదేశిస్తానని, బిటి రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని మోత్యనాయక్ తెలిపారు.ఈయన వెంబడి కాంగ్రెస్ నాయకులు సంతోష్ తదితరులు ఉన్నారు.

## పచ్చదనం పెంచుతూ ఆహ్లాదాన్ని పంచుతాం

- కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి



**కాప్రా /జవహర్ నగర్, జులై 8: నినాదం న్యూస్**

పచ్చదనం పెంచుతూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని చెన్నాపురం పార్కు, శానిటేషన్ పనులను కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేస్తూ ఇంటికి వచ్చే ఆటోరిక్షాలోనే చెత్త వేయాలని, రోడ్లపై చెత్తను వేస్తే జరిమాన విధిస్తామని హెచ్చరించారు. జవహర్ నగర్ పరిశుభ్రతకు పెద్దపీఠ వేస్తామని అన్నారు. వర్షాకాలం సంభవిస్తున్న వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన ఒగ్గు కళాకారులు



**కోడంగల్ జులై 8 నినాదం న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ వేడుకల్లో భాగంగా దేశ రాజధాన్యాఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో ఈనెల 9,10తేదీలలో జరిగే ఉత్సవాల్లో ఒగ్గు డోలు ప్రదర్శనకు సోమవారం వికారాబాద్ జిల్లా నుండి బయలుదేరినట్లు ఒగ్గు డోలు సంఘం అధ్యక్షుడు ఒగ్గు బీరప్ప తెలిపారు. వికారాబాద్ జిల్లా లోని బొంరాస్ పేట్ మండలంలోని నాందార్ పూర్ గ్రామానికి చెందిన శివకుమార్, రాఘవేందర్, మల్లేష్, లతో పాటు బంటారం మండలానికి చెందిన భద్రయ్యలు బయలుదేరినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి 20 మంది ఒగ్గు కళాకారులకు అవకాశం దక్కిందని, అందులో వికారాబాద్ జిల్లా నుంచి 5 మంది కి అవకాశం దక్కిందని, వికారాబాద్ జిల్లా లోని బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ గ్రామానికి చెందిన వారే 4గురికి అవకాశం దక్కడం గర్వకారణమని మండల వాసులు, గ్రామ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, డా"ఉస్తాద్ ఒగ్గు రవి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 8 నినాదం న్యూస్:**

పరిగిలోని గ్రీన్ పార్క్ హెూటల్‌లో రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత ప్రమాణాలపై స్కూల్ బస్సు యజమాన్యాలకు, స్కూల్ బస్సు డ్రైవర్లకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వీరేంద్రనాయక్, కిషోర్, మాట్లాడుతూ ప్రతీ స్కూల్ బస్సులో మెడికల్ బాక్స్, ఫైర్ కిట్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, హ్యాండ్ బ్రేక్, ఇండికేటర్ లైట్స్, ప్రతి బస్సులో ఉండుట తప్పనిసరి అని అదేవిధంగా ప్రతి బస్సు యొక్క పత్రాలను, టాక్స్ ప్లేట్, ఆర్సి డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత పత్రాలను వాహనంలోనే ఉంచుకోవాలని, డ్రైవర్ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, రవాణా నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణం సాగించాలని తెలియజేశారు.




# ఫేక్ పట్టాలతో నాలుగు అంతస్తుల నిర్మాణం

- ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం
- వెల్లువెత్తుతున్న ఆరోపణలు



**కుత్బుల్లాపూర్, జూలై 7 (నినాదం న్యూస్)**

దుండిగల్ మున్సిపల్ అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేస్తున్న రెవిన్యూ అధికారులు కానీ మున్సిపల్ కమిషనర్ గాని పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ భూమి కబ్జా చేశారంటూ సర్వే నెం.120లో ఈమధ్యనే ఓ ప్రజా ప్రతినిధిపై అధికారులు కేసునమోదు చేశారు. బహుదూర్ పల్లి సర్వే నెం.128 పేరుతో 131 ప్రభుత్వ భూమిని ఆక్రమించి రెవెన్యూ, మున్సిపల్ అనుమతులు తీసుకోకుండానే మరో ప్రజాప్రతినిధి నిర్మించిన అక్రమ నిర్మాణంపై అధికారులు పాక్షిక చర్యలతో పని కానించారు. తాజాగా బహుదూర్పల్లి సర్వే నెం.238, 239 ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణాలపై దుండిగల్ తహశీల్దార్, కమిషనర్ కు మున్సిపల్ కౌన్సిలర్ స్వయంగా ఫిర్యాదు చేశారు. నాలుగు అంతస్తుల భవనం నిర్మించే వరకు సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అధికారుల తీరు ఉన్నదని చివరికి మొక్కుబడి చర్యలతో వెనుదిరిగి రావడం అధికారుల పని తీరుకు నిదర్శనమని పలువురు వాపోతున్నారు. అక్రమార్కులకు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సర్వే నెంబర్.238, 239 ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ భరత్ తహశీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ కు ఫిర్యాదు చేశారు. 25 మంది నిరుపేదలకు పంపిణీ చేసిన120 గజాల చొప్పున ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ పట్టాల పేరిట ఎలాంటి అనుమతులు లేకుండానే నాలుగు అంతస్తుల నిర్మాణం చేపట్టారని మున్సిపల్ కమిషనర్ కమిషనర్



తహశీల్దార్‌కు, కమిషనర్‌కు కౌన్సిలర్ ఇచ్చిన ఫిర్యాదులు..

సత్యనారాయణకు సహితం ఫిర్యాదు చేశారు. కౌన్సిలర్ ఫిర్యాదు చేస్తున్న అనుమతులు లేని బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణానికి..! ప్రభుత్వ ఏ పట్టాను జారీ చేసిందో విచారించి వెంటనే చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ భరత్ ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికుల సమాచారం ప్రకారం 238లో మిగులు భూమి లేదని, 239లో మాత్రమే ఉన్నదని తెలిపారు. సదరు బహుళ అంతస్తుల అక్రమ కట్టడానికి పట్టా లేదని, 239 స్థలం ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు కూడా ఆరోపిస్తున్నారు. సదరు అక్రమ నిర్మాణం మాజీ సర్పంచికి చెందినదిగా స్థానికులు ఆరోపిసున్నారు.బహుదూర్పల్లి సర్వే నెం.238, 239 ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ పట్టాల పేరిట నిర్మించిన బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ గండిమైసమ్మ తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ భరత్ కుమార్, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌ను కోరినట్లు భరత్ ప్రకటనలో వివరించారు.

# మైనర్లను పనిలో పెట్టుకుంటే చర్యలు

- అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



**రంగారెడ్డి ప్రతినిధి, జూలై 8 (నినాదం న్యూస్) :**

14 సంవత్సరాలలోపు పిల్లలను, మైనర్లను పనిలో పెట్టుకుంటే ఆయా యాజమాన్యాల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ జులై 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని బాలల హక్కులను హరించడం నేరమని అన్నారు. 14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బాల కార్మికులను గుర్తించి వారిని రక్షించే ప్రయత్నం చేస్తుందని వెల్లడించారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాలకార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. బాలలను పనిలో పెట్టుకున్న వారిపై కేసులు నమోదు చేస్తారని వివరించారు. బాల కార్మికులతోపాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల్లో మానసిక పరివర్తనకై కౌన్సిలింగ్ ఇప్పించి చదువుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సైబరాబాద్, రాచకొండ పరిధిలో 11 ఆపరేషన్ ముస్కాన్ టీములు పని చేస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్క కేసును బాధ్యతగా పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. డీసీపీఓలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించి ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసీపీఓలను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్ములించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో, సమిష్టిగా పనిచేసి బాల కార్మికులను రక్షించాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి పద్మజా రమణ, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మెహన్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి దేవి, ఆర్డీఓలు సూరజ్ కుమార్, సాయిరామ్, అనంత్ రెడ్డి, సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారులు, చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ నరేందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, సిడిపిఓలు,ఎన్.జీ.ఓలు , చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు భూముల అమ్మకంపై చర్యలు తీసుకోవాలి

- మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్

**కోడంగల్ జులై 8 నినాదం న్యూస్**



కోడంగల్ ప్రాంతంలో గల వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా అమ్మిన కొనుగోలు చేసిన అట్టివారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోడంగల్ మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈవిషయంలో ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే వక్ఫ్ భూములను కొందరు కబ్జా చేసి క్రయవిక్రయాలకు పాల్పడుతున్నట్లు ఆయన అన్నారు. క్రయవిక్రయాలకి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో రెవెన్యూ అధికారులు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



**మహేశ్వరం, జులై 8 (నినాదం న్యూస్)**

పాతబస్తీ చంద్రాయణగుట్ట గ్రామంలో బొడ్రాయి (పోత లింగన్న) విగ్రహ పునః ప్రతిష్ఠాపనోత్సవ తొలి వార్షికోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. రెండు రోజుల ఉత్సవాలలో భాగంగా బొడ్రాయిన పసుపు, కుంకుమ, పూలతో అలంకరించారు. బలిగంప, బోనాల సమర్పణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చాంద్రాయణగుట్ట, కేశవగిరి, కుమ్మర్వాడి, ఆర్ఎస్ఎస్మైదానం, గాంధీ విగ్రహం తదితర బస్తీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్య లో బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పసుపు, వేపాకులు, నీళ్ళతో సాకపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కొబ్బరి కాయలు కొట్టి హారతులిచ్చారు. కుటుంబ సభ్యులను చల్లంగ చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ పంతులు, ఆర్గనైజేషన్ నాగరాజు, ధర్మాకర్, రాజేందర్, పోచయ్య గౌడ్, అజయ్ గౌడ్, మల్లేష్ గౌడ్, నితీష్ గౌడ్, రెండవ ప్రతిష్టాపన హాజరైన ముఖ్య అతిథిగా కిషన్ పాలంఘటి తోడ్, గురు చరణ్ రాజ్ పాలంటితోడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 8 నినాదం న్యూస్:**

జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా నిరోధించేందుకు మంచి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా, ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాదులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం లు తరచుగా వసతి గృహాలు, పాఠశాలల వంట గదులను సందర్శించి తగు సూచనలు చేయాలని ఆయన తెలిపారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేసేందుకు చర్యలు తీసుకునేలా మున్సిపల్, పంచాయతీల ప్రత్యేక అధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలు, వసతగృహాలను వైద్య సిబ్బంది సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా మందులను కూడా సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా ఉత్తర్వులు జారీచేయాలని డీఈవో కు సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, వైద్య ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ అమర్ సింగ్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పవన్ కుమార్, డిఇఓ రేణుక దేవి, ఎస్సీ, బీసీ, మైనార్టీ శాఖల అధికారులు మల్లేష్ , ఉపేందర్, హనుమంతరావు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## శ్రీ భావన ఋషి నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి



**కాప్రా,జులై 8 నినాదం న్యూస్ :**

శ్రీ భావన ఋషి నివాసితుల సంక్షేమ సంఘం, పద్మశాలి టౌన్‌షిప్, కాప్రా, కాలనీ వాసుల నూతన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం బ్యాలెట్ విధానం ద్వారా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మాతూరు నరేంద్ర రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా నామాల సుగుణేష్, ఉపాధ్యక్షుడుగా కళ్ళెం రాము, కోశాధికారిగా బీ సదానంద్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా జి భరత్ రాజ్, కార్యవర్గ సభ్యులుగా ఎన్ .లత ,బీ . ప్రసన్న కుమారి, టీ. పరమేష్, దీపను ఎన్నుకున్నారు. ఎం కిషోర్‌పై సుమారు 20 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి గెలుపొందారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాతూరు నరేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామాల సుగుణేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. కోపరేటివ్ సొసైటీ ,జిహెచ్ఎంసి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అన్నిఅభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత వైఎస్ఆర్





**కుత్బుల్లాపూర్ జూలై 8 (నినాదం న్యూస్)**

దివంగతనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనా శ్రీశైలం గౌడ్, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడారు. అనునిత్యం పేదల అభ్యున్నతి కోసం కోసం పరితపించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. అభిమానులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు, ఎన్ స్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్ఆర్

- మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

**కాప్రా / జవహర్ నగర్, జులై 8, నినాదం న్యూస్ :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని, ఫీజు రీయంబర్స్మెంట్తో పేదింటి బిడ్డల ఉన్నత చదువులకు ఊపిరిపోసిందని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో పేదలకు మేలు జరిగిందని అన్నారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, నాయకులు వినయకుమార్, శ్రీనివాస్, భాస్కర్, మిట్టు యాదవ్, వెంకటేశ్వర్లు, పద్మారావు, రాజు యాదవ్, అనంతలక్ష్మి, విజయ పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ విగ్రహానికి బట్టు జగన్ యాదవ్ నివాళి

**ఎల్బీనగర్ నినాదం ప్రతినిధి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ నివాళ్లు అర్పించారు.



### వైఎస్ఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- ఎన్ఎస‌యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కుత్బుల్లాపూర్, జూలై 8 (నినాదం న్యూస్)**

వై.యస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా గాజులరామారం సర్కిల్ నందు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గొల్ల జాన్ మాట్లాడుతూ కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి చేసిన మహానేత వైఎస్ఆర్ అన్నారు.

**హబీబ్లాల ఆధ్వర్యంలో .. తాండూర్ ప్రతినిధి జులై 8 నినాదం :** తాండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీబ్లాల ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పర్సన్ స్వప్న పరిమళ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి, రాజీవ్ కాలనీలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీ బ్లాల, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, మాజీ కౌన్సిలర్స్ పి బస్వరాజ్, లింగదల్లి రవి కుమార్, కౌన్సిలర్ వెంకన్న గౌడ్, సీనియర్ నాయకులు అబ్దుల్ సమాద్, జలాల్, నీరటి రామలింగం, సోషల్ మీడియా ఇంచార్జ్ ఓవైసీ, రజక రాజు, జిలాని, రవీందర్ పాల్గొన్నారు.



## మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత అందరిది

కాప్రా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఏం శ్రీదేవి

**కాప్రా జూలై8: నినాదం న్యూస్**



మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత మనందరినీ కాప్రా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఏం శ్రీదేవి అన్నారు. పర్యావరణ వారోత్సవంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏ ఎస్ రావు నగర్ %డ%చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమము ప్రారంభించారు. సోమవారం కాప్రాలోని కాల్ పబ్లిక్ స్కూల్లో క్లబ్ అధ్యక్షురాలు ఎం.శ్రీదేవి మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్ తరపున క్లబ్ సభ్యులు అనేకప్రాంతాల్లో చెట్లు నాటుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సభ్యులు కంతేటి విజయకుమార్, ఆర్పీ సేథ్, సునీల్ కుమార్, డాక్టర్ దినేష్ పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా చేపట్టాలి

**- అధికారులతో కలిసి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, జూలై 8, (నినాదం న్యూస్):**

సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద క్షేత్ర స్థాయిలో సోమవారం తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్స్ పూర్తయినట్లు, స్ట్రక్చర్ ల పనులు పురోగతిలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని ఆయన తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులు బాధ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూములకు నష్ట పరిహారం అందజేయడం త్వరితగతిన చేయాలన్నారు. భూసేకరణ క్రింద కోల్పోయిన భూమి కాకుండా, దాని ప్రభావంతో వ్యవసాయానికి ఉపయోగం లేని భూములు ఉంటే, అట్టి రైతులకు న్యాయం చేయాలన్నారు. భూ సేకరణ సమస్యలుంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తేవాలన్నారు. పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి అనుకున్న సమయానికి పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగించి, నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా నీటిపారుదల సిఇ శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ శ్రీనివాస రెడ్డి, ఇఇ అర్జున్, డిఇ చంద్రశేఖర్, జెఇ సాగర్, ఏన్కూరు మండల తహశీల్దార్ శేషగిరిరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సిఎం సహాయ నిధి

**- అంబటి వెంకటేశ్వరరావు**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి చింతకాని జూలై 8(నినాదం న్యూస్)**

నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన కటికాల నాగలక్ష్మి కిమంజూరైన రూ.60,000, వేల్పుల గోపయ్యకు రూ.54,000, విలువగల 2 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో.. చింతకాని మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు, బొల్లకొండ రామారావు, తిరుపతి కనకారావు, తిరుపతి రామ కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, వలమల అప్పారావు, బండి ఉపేందర్, నర్సంశెట్టి శ్రీనివాసరావు, నర్సంశెట్టి దేవేంద్ర రావు, వేల్పుల లింగయ్య, చిర్ర నారాయణ, నాగరాజు గోద ప్రసాద్ పాల్గొన్నారు.

## కారేపల్లిని పట్టించుకోండి సారు..

**- కలెక్టర్‌ను కలిసిన ఎస్.కె గౌసుద్దీన్ - కారేపల్లి పర్యటనకు రావాలని వినతి**

**కారేపల్లి, జూలై 08 (నినాదం న్యూస్):**



కారేపల్లిలో సమస్యలు తిష్ట వేస్తున్నాయి పట్టించుకోండి సారు అంటూ మాజీ వార్డు సభ్యుడు ఎస్.కె గౌసుద్దీన్ ఖమ్మంలో సోమవారం కలెక్టర్ ముజామిన్ ఖాన్ ను కలిశారు. సీసీ రోడ్లు లేక, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వివరించారు. వర్షాకాలం ప్రారంభం అవడంతో రహదారుల వెంట నడవలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మండల కేంద్రంను పట్టించుకోవాలని, కారేపల్లి పర్యటనకు రావాలని కోరారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. గౌసుద్దీన్ మాటలు విన్న కలెక్టర్ వెంటనే ఆయా శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. గౌసుద్దీన్ తెలిపిన సమస్యలపై శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

## సొసైటీ ఆధ్వర్యంలోని పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 8 (నినాదం న్యూస్)**

ఖమ్మం జిల్లా వేంసూరు మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సొసైటీలకు ఎటువంటి పనులు కావాలన్నా నాబార్డు తరఫున మంజూరు చేయిస్తానన్నారు. అదేవిధంగా 7వేల ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తేనే వేంసూరు మండలంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామన్నారు. ఇప్పటివరకు పామాయిల్‌ను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని, రైతులు పామాయిల్ పంట వేస్తే అధిక దిగుబడి, లాభాలు వస్తాయని, మన దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి రావాలని రైతులను కోరారు. అదేవిధంగా గోదావరి జలాలు, లంక సాగర్ కు, వేంసూర్ కు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. పంటలు పండించే భూములకు మాత్రమే రైతు భరోసా అందుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తక్కెళ్ళపాటి గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు, కూరపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు నున్న రాంబాబు, నాయుడు వెంకటేశ్వరరావు, ఎండి ఫైజుద్దీన్, ఎండి ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్‌తోనే అసలు మోసం




- గుట్టకిందగుంపులో రాని ఉపాధ్యాయులకు హాజరు
- పాఠశాలకు వచ్చి ఇంటికి వెళ్ళిన ప్రధానోపాధ్యాయుడు
- కారేపల్లి మండలంలో ఉపాధ్యాయుల ఇష్టారాజ్యం
- కలెక్టర్ సారు కారేపల్లిలో ఏంది పరిస్థితి.!

**కారేపల్లి జూలై 08 (నినాదం న్యూస్):**



రాష్ట్ర ప్రభుత్వం, ఖమ్మం జిల్లా కలెక్టర్ ప్రధానంగా విద్యాబోధనపై ప్రత్యేక చర్యలు చేపడుతుంటే కారేపల్లి మండలంలో మాత్రం కొన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వాటికి విరుద్ధంగా నడుస్తున్నారు. నాడు సీతారాంపురం పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు అలా ఉంటే, నేడు గుట్టకింద గుంపు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు అదే బాటలో ఉంది. వీటికి నిదర్శనమే కారేపల్లి మండల పరిధిలోని గుట్టకింద గుంపు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తీరు.

**సమాచారంతోనే అసలు కథ**

గుట్టకింద గుంపు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు శనివారం ఉదయం లేరనే సమాచారం నినాదం పత్రిక కు అందింది. ఉదయం 10.40 నిమిషాలకు నినాదం పత్రిక విలేకరి పరిశీలనకు వెళ్లారు. ఉపాధ్యాయులు ఎవరూ లేకపో వడంతో విద్యార్థులు తరగతి గదుల్లో గందరగోళంగా ఉన్నారు. అక్కడే ఉన్న వంట మనిషి ఒక్క ప్రధానోపా ధ్యాయుడు మాత్రమే వచ్చారని మిగతా ఇద్దరూ రాలేదని తెలిపారు. పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు సార్ ఇంటికి వెళ్లి వస్తానని తనకు చెప్పి వెళ్లారని అన్నారు. నినాదం విలేకరి వెళ్లిన విషయం తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లిన ఉపాధ్యా యుడు హుటాహుటిన తన టు వీలర్ పై వచ్చారు.

**ముగ్గురికి హాజరు అరగంటలో ఒకరిది కట్**

ఆన్లైన్ లింకు ద్వారా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యా యులు ఇద్దరికీ హాజరు వేశారు. ఒక ఉపాధ్యాయుడు మాత్రం పక్క గ్రామమైన ఉసిరికాయలపల్లికి బదిలీపై వెళ్లిన హాజరు మాత్రం ఇక్కడే పడింది. ఎంఈఓ జయరాజు మాత్రం తాము గుట్టకింద గుంపు పాఠశాల నుండి ఎవరిని రిలీవ్ చేయలేదని అన్నారు. మరో ఉపాధ్యాయురాలు ఆలస్యంగా వస్తానని తెలపడంతో ఆమెకు హాజరు పడింది. నినాదం పత్రిక వివరాలు సేకరించే పనిలో వివరాలు తెలుసుకొని అరగంటలోనే వేసిన హాజరును తీసేశారు.

**ఇంటికి వెళ్లి వచ్చాను : ప్రధానోపాధ్యాయుడు**

పాఠశాలలో ఎవరు లేని విషయాన్ని నినాదం విలేకరితో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడారు. దగ్గరలోనే భాగ్యనగర్ తండాలో మా ఇంటికి వెళ్లి వచ్చానని తెలిపారు. ఆన్లైన్లో హాజరు చేసే విధానం కన్ఫ్యూజ్ అయి రానివారికి హాజరు పడిందని తెలిపారు.

**ఉదయం ముగ్గురి హాజరు ఉంది: సిఆర్పి కిషోర్**

ఈ పాఠశాలలను చూసుకునే సిఆర్పి నినాదంతో మాట్లాడారు. ఉదయం ఆన్లైన్ లింకులో ముగ్గురు ఉపాధ్యాయుల హాజరు వేశారు. కొద్దిసేపటి తరువాత ఒకరిది హాజరు తొలగించి ఇద్దరివి మాత్రమే ఉంచారు.

**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం**

**-ఎంఈఓ జయరాజ్**

విద్యార్థులను మాత్రమే ఉంచి ఇంటికి వెళ్లిన హెచ్ఎం, పాఠశాలకు రాకుండా హాజరు పడిన ఉపాధ్యాయుల వివరాలన్నీ విచారణ చేపడతాం. ఉపాధ్యాయుల వ్యవహారాలపై చర్యలు తీసుకుంటాం. ఉదయం నుండి మొదలు సాయంత్రం వరకు ఉపాధ్యాయులు వారి విధులను సక్రమంగా నిర్వహించాల్సిందే. లేని వారిపై చట్టాలు, సెక్షన్లు, నిబంధనల ప్రకారం యాక్షన్లు తప్పనిసరిగా ఉంటాయి.



**న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ**

# న్యాయవాదులు విధుల బహిష్కరణ



**భద్రాచలం, జూలై 8(నినాదం న్యూస్)**

స్థానిక భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయవాదులు భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది కృష్ణ ప్రసాద్ పై కేసు నమోదు చేసి అతనిని భౌతికంగా దాడి చేసి గాయ పరిచి, చేతులకు సంకెళ్లు వేసి, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి న్యాయ వాది పరువుకు, హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన తీరుపై సంభందిత పోలీసులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదులు మాట్లాడుతూ కారకుల పై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని, ఏ న్యాయవాదిపై అయినా మున్ముందు ఇలాంటి ఘటనలకు పాల్పడితే న్యాయవాదులు ఐక్యమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయ వాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షు లు టీ చైతన్య, ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు ఎంవి రమణ, జాయింట్ సెక్రటరీ విద్యాధరి, ట్రెజరర్ బండారు రమేష్ బాబు, లైబ్రరీ సెక్రటరీ పేరాల వెంకటేశ్వర్లు, మరియు కార్యవర్గ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు, పర్శిక సోమరాజు, కాపుల ప్రకాశరావు, పామర్తి తిరుమలరావు, కొలిచలం నవీన్ కుమార్ సీనియర్ న్యాయ వాదులు కొడాలి శ్రీనివాసన్, రావి రామ్మోహన రావు, రేపూరి జయరాజు, శ్రీమన్నారాయణ, ఆవులూరి సత్య నారాయణ, పేరాల నాగరాజు, దన్నాన రాము, బండారు అరుణ్ చంద్, పడిసిరి శ్రీనివాసరావు, పాయం రవివర్మ, భాస్కర్ రావు, మల్లేష్, పులుసు తరుణి, కొండపల్లి మహేశ్వర రావు, యు గౌతమ్ కుమార్, సాధన పల్లి సతీష్, వర్ధన్, అరుణ శ్రీ, సంధ్య, భరణి కార్తీక్, కొర్సా నరేష్, ప్రవీణ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.



**ఇల్లందు, జూలై 8(నినాదం న్యూస్):** ఇల్లందులో న్యాయవాదులు తమ విధులను సోమవారం బహిష్కరించారు. భద్రాచలం పట్టణా నికి చెందిన న్యాయవాది కృష్ణ ప్రసాద్ పై అక్రమంగా కేసు నమోదు చేయడమే కాకుండా భౌతిక దాడి చేసిన పోలీసుల తీరును ఖండిస్తూ విధులు బహిష్కరించారు. న్యాయవాది హక్కులకు భంగం కలిగించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుడదని లేదంటే న్యాయవాదులం దరూ ఐక్యమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవికుమార్ నాయక్, జనరల్ సెక్రెటరీ కాంపెల్లి ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు చెన్నకేశవ రావు, మల్లికార్జున్ రావు, వెంకన్న, నరసయ్య, నాగేశ్వర రావు, గోపీనాథ్, సత్యనారాయణ, మహేశ్వర రావు, జయప్రకాష్, యాకయ్య, ఐలయ్య, ఊర్మిల పాల్గొన్నారు.

## మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి : కలెక్టర్



**ఖమ్మం, జూలై 8, (నినాదం న్యూస్):**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం హిమాం నగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్ పనులు పూర్తయినట్లు, మైనర్ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. మిగులు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం ద్వారా గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా, లైట్లు, ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పాఠశాల లోపల, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో పాటు నేలపై కూర్చొని, వారి విద్యా ప్రమాణాలు పరిశీలించారు. పిల్లలతో మమేకమై, వారిని ఉత్సాహపరిచారు.

# మణుగూరులో వైయస్సార్ జయంతి వేడుకలు

**మణుగూరు జులై 8( నినాదం న్యూస్) :** వైయస్సార్ జన్మదిన వేడుకలను మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు రెండు తెలుగు రాష్ట్రాల్లో నేటికీ దిగ్విజయంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు పీరీనాకి నవీన్ వైయస్సార్ అభిమాని సోమేశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఆయన రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ 108 104 నేటికీ కొనసాగుతున్నాయని ఆయన పెట్టిన పేదలకు బిక్షని వారి అభివర్ణించారు. వైయస్సార్ జన్మదిన వేడుకలను పరిష్కరించుకొని మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజశేఖర్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాల్లో 3000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను సంపూర్ణంగా అధ్యయనం చేసి ప్రజలకు కావలసిన పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి అంటే వైయస్సార్ వైయస్సార్ అంటే అభివృద్ధి పేదల గుండెల్లో శిరస్మరణీయంగా నిలిచి ఉంటారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదలు పడుతున్న ఇబ్బందులను అనారోగ్య బాధలను పాదయాత్రలు అర్థం చేసుకున్న రాజశేఖర్ రెడ్డి ఈ ఆరోగ్య సంక్షేమ పథకాలు నేటికీ దిగ్విజయంగా కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. అనంతరం మణుగూరులో రెడ్డి సమక్ష ఆధ్వర్యం లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. రెడ్డీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి మరణానికి ముందు రెడ్డి సంక్షేమ పథకానికి అనేక కోట్ల రూపాయలు మంజూరు చేసే వారిని ఈ నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు.





## నాగిలిగొండ శ్రీ సీతారామచంద్రస్వామీ దేవాలయ చైర్మన్‌గా "పదిమల"

**ఖమ్మం జిల్లా ప్రతినిధి చింతకాని జూలై 8(నినాదం న్యూస్)**



మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామ శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా నాగిలిగొండ మాజీ ఎంపీటీసీ పదిమల వెంకటనర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా గడ్డం రామారావు, కమిటీ సభ్యులుగా వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మద్దిన్ని రాము, పదిలోజు రామకృష్ణ, సత్తెనపల్లి గోపి, కొనకంచి నరసయ్య, పంది చిన్న కృష్ణయ్య, షేక్ పకీర్, చాట్ల సురేష్, ఇమ్మడి సత్యనారాయణ లను గ్రామస్తుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన పదిమల వెంకటనరసయ్య మాట్లాడుతూ గ్రామస్తులు మా పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, దేవాలయ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి దృఢ నిశ్చయంతో కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో తన వంతుగా తోడ్పాటు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ గా ఎన్నికకు కృషి చేసిన గ్రామ పెద్దలకు, కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'వీరన్న' విధేయతకే పట్టం.. !

- ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పొదెం - ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల
- విలువలు కల్గిన నేతగా వీరయ్యకు మంచి పేరు
- వీరయ్యకు సముచిత స్థానంతో జిల్లా కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు

**భద్రాచలం, జూలై 8(నినాదం న్యూస్)**



విధేయతకే కాంగ్రెస్ పట్టం కట్టింది. విలువల వీరన్నను కాంగ్రెస్ గుర్తించింది. ఫారెస్ట్ డెవలప్మె ంట్ చైర్మన్‌గా వీరన్నను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడు దల చేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నా యి. అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తగా, కష్టకాలంలో కాంగ్రెస్ అండగా ఉండటమే కాక, కోట్లాది రూపాయల ఆఫర్లను తృణపాయంగా విడిచి ఆదర్శ రాజకీయ నేతగా ఉన్న వీరన్నకు మంచి గుర్తింపు లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసి వీరయ్య స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైనప్పటికీ వీరయ్య సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించటం గమనార్హం.

**పొదెం వీరయ్య కుటుంబ నేపథ్యం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మంగపేట మండలం, తొండియా లక్ష్మీపురం గ్రామం వీరయ్యది. 1966 జనవరి 2వ తేదీన సమ్మయ్య, రాధాబాయి దంపతులకు జన్మించారు. సతీమణి పద్మ. ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వీరయ్య ఎంఏ పట్టా పుచ్చుకున్నారు.

**మూడుసార్లు ఎమ్మెల్యేగా**

పొదెం వీరయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ పార్టీ తరఫున ములుగు ఎమ్మెల్యేగా పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అజ్మీర చందూలాల్‌పై 14,55 ఓట్ల మెజార్టీతో గెలుపొంది 11వ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వీరయ్య తొలిసారిగా అడుగు పెట్టారు. 2004లో ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి సీతక్కపై 14,594 ఓట్ల మెజార్టీతో వీరయ్య గెలుపొందారు. 2018 భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగి టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుపై 11,785 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2023 భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో వీరయ్య ఓటమి చెందారు.

**కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు**

ఆది నుంచి వీరయ్య కాంగ్రెస్ కు వీర విధేయుడుగా ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం వీరయ్య పై నమ్మకంతో పలు పదవులను అప్పజెప్పింది. ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులుగా, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా వీరయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈసారి భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య ఓటమిపాలైనప్పటికీ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ, అనంతరం జరిగిన ఎంపీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులకు భారీ మెజార్టీ రావటంలో వీరయ్య క్రియాశీలక పాత్ర పోషించారు. తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ...కాంగ్రెస్ శ్రేణుల్లో వీరయ్య జోష్ నింపుతున్నారు. వివాదరహి తుడుగా, కాంగ్రెస్ కు వీర విధేయుడుగా ఉన్న పొదెం నాయకత్వముపై కార్యకర్తల్లో వీరయ్య చక్కని స్థానాన్ని పొందారు.

**విలువల వీరన్నగా పేరు**

పొదెం వీరయ్యకు విలువల వీరన్న గా మంచి పేరు ఉంది. భద్రాచలం ఎమ్మెల్యేగా వీరయ్య పని చేస్తున్న సందర్భంలో రాష్ట్రంలో దాదాపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు టిఆర్ఎస్ వలవేసి తమ పార్టీలోకి లాక్కోవడం జరిగింది.

ఆనాడు కాంగ్రెస్ లో కేవలం నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగలగా, అందులో వీరయ్య ఒకరు కావడం గమనార్హం. టిఆర్ఎస్ లోకి వీరయ్య వస్తే కోట్లాది రూపాయలు, మంత్రి పదవి సైతం ఇస్తానని టిఆర్ఎస్ ఆఫర్లపై ఆఫర్లు ఇచ్చినప్పటికీ... మూడు రంగుల కాంగ్రెస్ జెండాని విడవక కాంగ్రెస్ వీర విధేయుడుగా నిలిచారు.

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య గెలవాల్సి ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో జరిగిన కుట్రలు కుతంత్రాలతో వీరయ్య ఓటమి పాలు కాక తప్పలేదు. అయినప్పటికీ వీరయ్య పై ఏజెన్సీ ప్రజల్లో ఉన్న అభిమానం చెక్కుచెదరలేదు.

## వ్యక్తిత్వానికి విరమణ లేదు

**-ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డును సన్మానించిన పోలీస్ కమిషనర్**

**ఖమ్మం జులై 09, ( నినాదం న్యూస్):**

ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డులు షేక్. మాస్తాన్ హెచ్‌జి 595ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హెూం గార్డ్ ఆర్ఐ సురేష్, హెూంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, నాగరాజు, రవి హెూంగార్డ్ ఆఫీసర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రాణాపాయస్థితిలో ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్ప విషయం

**రోడ్డు ప్రమాదంలో గాయపడి రాష్ట్ర రోడ్లు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ బ్యూరో, జులై 8(నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్ప విషయమని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద ఏడిపి సంస్థ ద్వారా సుమారు 5కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ట్రామా కేర్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించేందుకు ఏడిపి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని, అలాంటి సమయంలో వారికి తక్షణ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి పంపించేందుకు ముందుగా ట్రామ సెంటర్ లో చికిత్సలు అందించేలా ఎకరం స్థలంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల అభినందించారు. ట్రామాకేర్ సెంటర్‌కు మరో ఎకరం స్థలం కావాలని కోరగా ఎకరం స్థలాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. ట్రామా కేర్ సెంటర్‌కు ఇదివరకే అన్ని యంత్ర పరికరాలు వచ్చి సిద్ధంగా ఉన్నందున పనులు త్వరితగతిన పూర్తి చేసి సెప్టెంబర్ 7న ట్రామాకేర్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఏడిపి సంస్థను ఆయన కోరారు. ప్రభుత్వం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఇకపై ప్రాణాలు పోకుండా అలాంటి పరిస్థితి రాకుం డా ట్రామా కేర్ సెంటర్ ద్వారా చికిత్స అందించే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా ఆగస్టు నుండి రైతు భరోసా అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతోఉందని మంత్రి పునరుద్ఘాటిం చారు. మూసి కాలువల పునరుద్ధరణ ద్వారా నల్గొండ జిల్లాలో సాగునీటిని అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు భవనాల శాఖ సెక్రెటరీ దాసరి హరిచందన మాట్లాడుతూ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడేందుకు ట్రామా కేర్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీని ద్వారా 60 నుండి 70 శాతం ప్రాణాలను కాపాడవచ్చు అని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి సహకారంతో 5 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఏడిపి సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు వల్ల రోడ్డు ప్రమాదానికి గురైన వారికి ప్రథమ చికిత్స అందించి హాస్పిటల్ కు పంపించడం వల్ల ఎక్కువ మందిని బతికించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు. మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, టెర్మినస్ ఎం డి, ఎస్ పి రెడ్డి, ఏడిపి సంస్థ ఎం డి విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ

**ఉత్తర్వులు జారీ చేసిన విద్యాద్యాశాఖ అధికారి రాజేందర్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 08 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు 50% శాతం ఫిజు రాయితీని కల్పిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు వినతి పత్రం అందజేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి రాయితీ కాపిని జర్నలిస్ట్ లకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు జిల్లాలోని జర్నలిస్ట్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జర్నలిస్ట్‌లు ఎడ్ల.సంతోష్, పావుశెట్టి శ్రీనివాస్,బెల్లం తిరుపతి,తడుక సుధాకర్‌లు ఉన్నారు.

## సింగరేణి ఓసి -3 కాంట్రాక్ట్ కార్మికులకు ఆరోగ్య పరీక్ష శిబిరం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 8 నినాదం న్యూస్):** గణపురం మండలంలోని సింగరేణి ఓసి త్రీ కాంట్రాక్ట్ కార్మికులకు ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. సోమవారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యపరీక్ష శిబిరాన్నిఅధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణి డైరెక్టర్ పిఏడబ్ల్యు ఆదేశాలు ప్రకారం సింగరేణి గనులలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలను చేస్తున్నారని వీటిని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఏరియా హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ప్రతి ఉద్యోగి ఆరోగ్య స్థితిని తెలుసుకోని పర్యవేక్షించడానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, మేనేజర్ భానుప్రసాద్, శ్రీనివాస్, సంక్షేమ అధికారి సాయికృష్ణ , డాక్టర్ హరి ప్రసాద్ , ఓసి త్రీ ఎస్విఈసి నిర్వాహకులు వెంకటేశ్వర్లు, ఏరియా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత



**మల్హర్ రావు, జూలై 8 (నినాదం న్యూస్):** మండలం లోని మల్లారం గ్రామానికి చెందిన మంథని సమ్మయ్య తొంటి మార్పిడి సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ 1,80,000 వేల ఎల్ఓసి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపద కాలంలో సహాయం కోరిన వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్..

- **అందరి సమస్యలకు పరిష్కారం చూపిస్తా..**
- **కోమటిరెడ్డి హామీ..**



**నల్గొండ బ్యూరో, జులై 8( నినాదం న్యూస్):** సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం నల్గొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం సమీపంలో గల మున్సిపల్ పార్కులో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. పలు సమస్యలను మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవాబు దారిగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 08 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 68 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుండిజిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో నోడల్ అధికారులను నియమించుకోవాలని అధికారులను ఆదేశించారు.మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సోమవారం నుండి ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించబడిన అంశాలపై సమీక్ష నిర్వహిస్తామని, వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించబడినవి సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్‌కు అవార్డు గర్వించదగ్గ విషయం

**చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి**



**మహదేవపూర్, జూలై 8 (నినాదం న్యూస్):** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంకు జాతీయస్థాయిలో అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని సంఘ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా తాను క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన రాజకీయ అనుభవాలను పునికి పుచ్చుకొని ఆయన సహకారంతోనే రాజకీయంగా ఎదగడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మంత్రి సహకారంతో సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.అనంతరం బ్యాంకింగ్ సేవా రంగంలో రైతులకు మెరుగైన సేవలు అందించినందుకుగాను పిఏసిఎస్‌కు జాతీయ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి ఎక్సెన్స్ అవార్డు రావడం పట్ల సంఘ చైర్మన్‌ను, పాలకవర్గ సభ్యులను మాజీ చైర్మన్ ఎలమంద్ర రామన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలికోట వరప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు. 1981-82 స్థాపించిన సంఘం అంచాలాంచెలుగా ఎదిగి జాతీయ స్థాయిలో అరుదైనా గుర్తింపు రావడం శుభపరిణామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయి, జెడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీటీసీ సభ్యులు మంచినీళ్ల దుర్గయ్య,రేవెల్లి మమత, చల్ల రమాదేవి, ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సంఘ మాజీ చైర్మన్ ఎనమంద్ర వామన్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలికోట వరప్రసాద్,కోట సమ్మయ్య,కటకం అశోక్, పాలకవర్గ సభ్యులు చీర్ల తిరుపతిరెడ్డి, మేసినేని కృష్ణారావు, చీర్ల శ్రీనివాస్, పంతంగి సుమన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాల గోడ పత్రిక విడుదల



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 8 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుండి అమల్లోకి తెచ్చిన నూతన చట్టాల అవగాహన గోడ పత్రికను సోమవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ నాగరికత సురక్ష సంహిత ,భారతీయ సాక్ష్య అధినయం, భారతీయ న్యాయ సంహిత కొత్త చట్టాలపై సిబ్బంది నైపుణ్యం సాధించేలా జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కొత్త చట్టం పరిధిలో జిల్లా వ్యాప్తంగా వారం రోజులలో 170 కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. చట్టాలను అతిక్రమించకుంట పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని, చట్టాలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, డిఎస్పి శ్రీధర్ రెడ్డి ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సిఐ లు చరమంద రాజు, రఘువీర్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జయంతి వేడుకలు



**కేసముద్రం జులై 8,(నినాదం న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆదేశాను సారంగా యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసిసి సభ్యులు గూగులోత్ దస్రు నాయక్ కార్యక్రమంలో బాలు,బాధవత్ శంకర్,ఎండీ నవాజ్, అల్లం నిరంజన్,బాదవత్ సుమన్, వేలిషల కామల్, ఎలేందర్, రామచందర్, ప్రేమ్,ఆగే చిన్న వెంకన్న,ఎండీ అలీం, పరకాల కుమార్,పిల్లి రమేష్, తోట సుధాకర్, నాగిరెడ్డి,సతీష్, తోట అఖిల్, అరుణ్, ఎండీ సమీర్, రాకేష్, తరుణ్, వీరన్న,బబ్లు,తదితరులు పాల్గొన్నారు.

## కెఆర్ఆర్‌లో వన మహోత్సవ పండుగ



**కోదాడ టౌన్, జులై 8( నినాదం న్యూస్):** కే.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవకార్యక్రమంలో భాగంగా ఈరోజు కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ మొక్కలు నాటడం జరిగింది.. ఎన్.ఎస్.ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ... మొక్కలను నాటి, సామూహిక వనాలను పెంచడం వలన వర్షాలు ఎక్కువగా పడి, పర్యావరణాన్ని మనం పరిరక్షించుకోవచ్చునని అన్నారు . అలాగే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, ముఖ్యంగా విద్యార్థులు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓ మొక్క నాటే విధంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మానవ మనుగడకు అతి ముఖ్యమైనవి చెట్లు అని అందుకే ప్రతి ఒక్కరూ ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో కేవలం ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ మాత్రమే కాకుండా... సామాజిక హితవును కోరుకునే ప్రతి ఒక్కరూ....వివిధ గ్రామాలలోని యువతను, ప్రజలను మొక్కలు నాటే విధంగా చైతన్యవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం జి. శ్రీనివాస్, పి.జ్యోత్స్న,యస్. దేవమని, ఆర్.గురవయ్య, వి.వాసు, వేముల వెంకటేశ్వర్లు, జి. యాదగిరి, మారం రెడ్డి. ప్రభాకర్ రెడ్డి, వి.బలభీమ రావు, ఆర్.రమేష్ శర్మ, యం.రత్నకుమారి, బి.రమేష్ బాబు, రాజేష్, పి. తిరుమల,యస్.గోపికృష్ణ, యం.చంద్రశేఖర్, అధ్యాపకేతర సిబ్బంది బి. సుజాత, బి.వీరయ్య, వి.జ్యోతి, మమత, డి.ఎస్. రావు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత



**తొర్రూరు జూలై 8 (నినాదం న్యూస్):** తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలో ఇటీవల వేరువేరు విధాలుగా మృతి చెందిన కుటుంబాలకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు వెలికట్టే గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సునీత రాజేందర్‌ల సహకారంతో స్వర్గస్తులైన బందు మల్లేష్, చిలుక మారి లక్ష్మిలలకు ఆర్థిక చేయూత అందించారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కనుకుట్ల కుమార్, వడ్లకొండ యాకయ్య లు మాట్లాడుతూ బందు మల్లేష్ ప్రమాదవశాత్తు ఆటో జీవనం కొనసాగిస్తున్న వ్యక్తి మృతి చెందగా.. మరో కుటుంబం చిలుక మారి లక్ష్మి గుండె సంబంధిత వ్యాధితో మృతి చెందగా ఇరువురి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జి సునీత దేవేందర్‌ల సహాయ సహకారాలతో ఆర్థిక చేయుత అందించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రమాదవశాత్తు కాకుండా ఇతర కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు సునీత దేవేందర్‌ల సహాయ సహకారాలతో చాలా రోజులుగా ఎంతో మందికి ఆర్థిక చేయి తన అందించడం కూడా జరిగిందన్నారు. కార్యక్రమంలో వెలికట్ట కాంగ్రెస్ గ్రామ పార్టీ కార్యదర్శి వడ్లకొండ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంధు సంజీవ, గ్రామ మాజీ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగ ఈశ్వరయ్య, వడ్లకొండ వెంకట సాయిలు, భోగ కమలాకర్, కొమ్ము యాకయ్య, బొచ్చు వెంకన్న, మడిపిద్ధి సారయ్య, దీకొండ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ గోడ పత్రిక ఆవిష్కరణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై08( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇంటింటా ఇన్నోవేటర్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పాఠశాల, కళాశాలలో చదువుతున్న యువకులు ఆవిష్కరణల మీద ఆసక్తి గలిగిన వారు మూడు నిమిషాల వ్యవధిలో వారి వీడియో తీసి 9100678543 నెంబర్ కు వాట్సప్ చేయాలని తెలిపారు. ఆవిష్కరణలు ఎంపిక చేయబడిన వారి వీడియోలను ఆగస్టు 15 రోజు ప్రదర్శించే అవకాశం ఉందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆవిష్కర్తలకు సర్టిఫికెట్‌తోపాటు టిఎస్ఐసి టీం ద్వారా ఉత్తమ ఆవిష్కరణలకు సాంకేతిక సహకారం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వివి అప్పారావు ,డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిఎంహెచ్ కోటా చలం, డిపిఓ సురేష్ కుమార్ ,డిటిడివో శంకర్, డిడబ్ల్యు ఓ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సైన్స్ అధికారి దేవరాజు, కోఆర్డినేటర్ రాజు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మెడికల్ క్యాంపు..



**కేసముద్రం, జూలై 8, (నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం, సబ్ స్టేషన్ తండాలోనీ, ప్రాథమిక ఉన్నంత పాఠశాల లో ఈరోజు మెడికల్ క్యాంపునిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీకాంత్, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలందరూ శుభ్రంగా స్నానం చేసుకోవాలి, వెచ్చని వేడి నీళ్లు తాగాలి, చల్లని నీళ్లు తాగొద్దని చెప్పడం జరిగింది. మరియు జ్వరం దగ్గు వచ్చినా ఎలాంటి సమస్య ఉన్న మీ తల్లితండ్రులకు గాని మీ గురువు కి చెప్పాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిత . ఆశ వర్కర్ శిరీష, హెచ్ఎం బద్రు .పాల్గొన్నారు. యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ హెచ్ ఆర్ డి నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## నర్సంపేటలో ఆజర స్పెషాలిటీ క్లినిక్‌ను ఎమ్మెల్యే దొంతి ప్రారంభోత్సవం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 08 (నినాదం న్యూస్):** అజర ఆసుపత్రి వరంగల్ వారి బ్రాంచ్ అజర స్పెషాలిటీ క్లినిక్ నర్సంపేట పట్టణంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అజర స్పెషాలిటీ క్లినిక్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎన్ రాజారామ్, నర్సంపేట ఐఎంఏ కోశాధికారి డాక్టర్ వి ఎం జయుడు, నర్సంపేట రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నర్సంపేట ఇంచార్జ్, రామానంద్, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు, పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ చైర్మన్, నర్సంపేట లోని చాలా మంది వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆజర ఆసుపత్రి ఎండి డాక్టర్ బండారు శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నర్సంపేట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ బ్రాంచ్‌ని ప్రారంభించామని, ప్రతిరోజు అజర ఆసుపత్రి నుంచి ఒక డాక్టర్ బ్రాంచ్ లో అందుబాటులో ఉం టారని ఆయన అన్నారు. ఆదివారం: ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం,సోమవారం: ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ ఆకుల సుమన్,మంగళవారం: ప్రముఖ ఆర్థోపెడిషియన్ డాక్టర్ మూల సమర్థ్ రెడ్డి,బుధవారం: ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పాలగిరి షఫీ,గురువారం: ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పొన్నాల నీరజ,శుక్రవారం: ప్రముఖ కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ బత్తిని రిషిత్, శనివారం: ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మంగళపల్లి వెంకటరమణ, అందు బాటులో ఉంటారని చెప్పారు.ఈ బ్రాంచ్ ని నర్సంపేట పరిసర ప్రాంతాల వారు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి అజర ఆసుపత్రి ఎండి డాక్టర్ బండారు శివ సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ మట్టి రవాణాను ఆపండి..

- 2కోట్ల మట్టి తరలిస్తున్న ఆపేవారు లేరు
- అడ్డు పడ్డ గ్రామస్తులపై కేసులు పెడుతున్నారు.
- బండి మల్లయ్య యాదవ్ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్ ):** గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ తమరితో మనవి చేయునది ఏమనమగా కరీంనగర్ రూరల్ మండలము మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన పురేని గుట్ట మట్టిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి సరఫరా చేస్తున్నప్పుడు మట్టి పంట పొలాలపై దుమ్ము దూళి పడి పంట నష్టం కలిస్తున్నారని జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ముగ్గదుంపూర్ గ్రామ నివాసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ,అక్రమదారులను నిలదీసినందుకు,నాపై అక్రమంగా కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ 89/2023, నా పత్తి చేసులో నుండి లారీలతో తొక్కినా పత్తిపంట నష్టం కలిగించినారు. ఈ అక్రమ మట్టి రవాణా జువ్వాడి రాజేశ్వర్‌రావు కొంతమంది అండదండలతో అక్రమంగా మట్టిని సరఫరా చేసినారు. ఇట్టి విషయమై నేను గ్రామ ప్రజలు నిలదీయగా నాపై కేసులు పెట్టి నన్ను భయభ్రాంతులకు గురి చేస్తూ, చంపుతామని బెదిరించినారు. దాదాపుగా రూ. 2కోట్ల రూపాయల విలువ చేసే మట్టిని సరఫరా చేసినారు. ఈ విషయముపై సమగ్ర దర్యాప్తు జరిపించి, అక్రమంగా మట్టిని తరలించిన అక్రమ దారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవలెను. ఈ అక్రమ మట్టి తరలింపు గురించి నేను పలుమార్లు పోలీస్ స్టేషన్ యందు ఫిర్యాదు చేసినా, 100 డయల్ చేసినా ఎలాంటి చర్యలు వారిపై తీసుకోలేదు. కానీ ఫిర్యాదు చేసిన నాపై అక్రమ కేసులు పెట్టినారు. ఇది ఎంతవరకు న్యాయం ఇప్పటి వరకు కోట్ల రూపాయల విలువ చేసే ఈ అక్రమ మట్టి రవాణా గురించి ఎలాంటి దర్యాప్తు చేయలేదు. అక్రమదారులను పట్టుకోలేదు. వారి పేరు బయట పెట్టలేదు. రాత పూర్వకంగా పేరుతో సహా ఫిర్యాదు చేసినా, ఈవిషయముపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మాకు చాలా బాధాకరంగా, ఈ అక్రమ రవాణ వెనుక పెద్దమనుషుల హస్తం ఉన్నాదని అనుమానంగా ఉన్నది. అట్టి స్థలంలో గత ప్రభుత్వం అగ్రికల్చర్ కళాశాల మంజూరు చేసినారు.ఆ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించడంలో కూడా అక్రమలు జరిగాయి.ఈ విషయంలో వెంటనే మట్టి అక్రమ తరలింపు దారులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకొని నాకు, నా గ్రామ ప్రజలకు న్యాయం చేయగలరని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రజావాణికి 105 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీపీఓ తరుణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిజాంకాలనీలో చోరి



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని 6వ టౌన్ పరిధిలో నిజాంకాలనీలో చోరి జరిగింది. ఆదివారం రాత్రి నిజాంకాలనీకి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి మూడు తులాల బంగారం, 50 వేల నగదు చోరికి పాల్పడినట్లు తెలిసింది. సోమవారం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఇంటి సమీపంలో ఉన్న సీసీటీవీ పుటేజిల్లో దొంగల ఆనవాళ్ళు లభించాయి.

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శిగా కుసుంబ ఆదర్శ్



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్):** బి.సి విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా కుసుంబ ఆదర్శ్ నీ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి నియమించారు. నా నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పటేల్ కి , కరీంనగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కి,కరీంనగర్ జిల్లా యువజన సంఘం వర్కింగ్ పెసిడెంట్ మాదాసు సంజీవ్ పటేల్‌కి కృతజ్ఞతలు ధాన్యవాదములు తెలియజేస్తున్నాను బీసీ యువత సమస్యల పరిష్కరించుటకు నావంతు కృషి చేస్తానని, పెండింగ్ లో ఉన్న బీసీ రుణాలు సాధించేవరకు, బీసీల్లో ఉన్న అన్ని ఫెడరేషన్ల కు బడ్జెట్ కేటాయించే వరకు పొరడుతానని కుసుంబా ఆదర్శ్ తెలిపారు.

## ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు అలీ భాయ్ జన్మదిన వేడుకలు



**కోదాడ ,జులై 8(నినాదం న్యూస్):** కోదాడ పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు అలీ భాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి టిపిసిసి డెలిగేట్ మాజీ ఎడమకాలవ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ నిర్జయిని వెంకటరత్నం బాబు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ అలీ భాయ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని మైనార్టీలకు అండగా ఉంటూ ఎన్నో సేవలు అందిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్స్ బండల కోటిరెడ్డి షాబుద్దీన్ కాజా కోదాడ డివిజనల్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు బైజాన్ మాజీ ఎంపీటీసీ ఫయాజ్ అంబటి కర్ర శ్రీనివాస్ కోదాడ పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్ దాని కోదాడ పట్టణ యూత్ అధ్యక్షులు యజాజ్ ముస్తఫా మాతంగి బసవయ్య కబీర్ హైమద్ బాబా దాదావాలి మహిమూద్ రఫీ నసీర్ మునీర్ షఫీ జహీర్ కలీం తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

**రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్‌భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఎల్లప్పుడూ పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించిన వ్యక్తి వైఎస్సార్ అని, ఆయన లేని లోటు ఎవరు తీర్చలేని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాకు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, జిల్లాలో విద్యార్థుల కోసం తెలంగాణ యూనివర్సిటీ,మెడికల్ కళాశాల, గుత్ప అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ లు ఆయన హయాంలోని వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణురాజ్,రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి విపుల గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, బీసీ సెల్ అధ్యక్షులు నరేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, స్వామి గౌడ్,సాయిలు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, జూలై 8 (నినాదం న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు మండలాధ్యక్షుడు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ 9 గంటల ఉచిత విద్యుత్తు అందించి రైతు నేతగా గుర్తింపు తెచ్చుకున్నారని వారు అన్నారు. అత్యవసర సమయాల్లో ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే ఒక్క ఫోన్ 108 కి అంబులెన్స్ గ్రామాలకు వచ్చే విధంగా చేసిన గొప్ప నేత డాక్టర్ వైఎస్ఆర్ అని వారు అన్నారు. నిరుపేద విద్యార్థుల కొరకు ఫీజు రియాబర్స్మెంట్ స్కాలర్‌షిప్లు అందించి ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును కల్పించిన మహానీయుడు డాక్టర్ వైఎస్ఆర్ అని వారు కొనియాడారు. అలాంటి మహనీయుడు నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఇలాంటి పేదల నాయకుడు ఎక్కడ ఉన్న ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఈ సందర్భంగా అన్నారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ఏముల పుష్పలత సోషల్ మీడియా ఇన్చార్జ మిడిదొడ్డి రాజు తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించే చర్యలు

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల, జూలై 8 (నినాదం న్యూస్):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# డయేరియా వ్యాధిని నిర్మూలిద్దాం..



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 08 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ అధ్యక్షతన వరంగల్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అనుమతితో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు డయేరియాను నిర్మూలిద్దాం అనే అంశంపై జిల్లాలో వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేసి ఎవరికైనా డయేరియా వ్యాధి వచ్చినట్లయితే వెంటనే తగుచర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణహాని లేకుండా కాపాడాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు.డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ డయేరియా సాధారణంగా వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం, కలుషితమైన నీటిని సేవించడం, సురక్షితమైన తిను పదార్థాలను తీసుకోకపోవడం ,ఈగల వలన, అపరిశుభ్రమైన వాతావరణం వలన డయేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుంది. 5ఏళ్లలోపు పిల్లలకు ఎక్కువ సోకే అవకాశం ఉన్నదని, ప్రజలంతా డయేరియా వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డయేరియా వ్యాధిని నివారించడానికి వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి 5సంవత్సరాలు పిల్లలకు ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ టాబ్లెట్లు ఇవ్వడం జరు గుతుందని, ఓఆర్ఎస్ ద్రావణం వలన డయేరియా తగ్గడం జింక్ టాబ్లెట్ వలన పిల్లలలో ఇమ్యూనిటీ రావడం,ఆకలిపెరగడం, చురుకుదనంగా ఉంటుందని, డయేరియా వ్యాధి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా జోడి నెంబర్‌వన్ అనగా ఓఆర్ఎస్ జింక్ టాబ్లెట్లను 14 రోజుల వరకు తీసుకోవాలని తెలిపారు. ఓఆర్ఎస్ తయారు చేయి విధానం గురించి గ్రామ పంచాయతీలో, అంగన్వాడి సెంటర్లలో వివరించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజల అవసరాల నిమిత్తం ఓఆర్ఎస్ కార్నర్ పెట్టడం జరిగింది. ఎవరికైనా డయేరియా లక్షణాలు ఎక్కువ ఉన్నట్లయితే వెంటనే వారిని ఉన్నతమైన ప్రభుత్వ దావఖానకు పంపవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి ఒక్కరూ ఈ డయేరియాను స్టాప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.ఈ కార్యక్రమం ఆగస్టు 31 వరకు నిర్విరామంగా జరుగుతుందన్నారు. డయేరియా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండేటట్లు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ ,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.. న్యాయవాదిపై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**



**కోదాడ,జూలై8(నినాదం న్యూస్):** భద్రాచలంలో న్యాయవాదిని పోలీసులు స్టేషన్ లో కొట్టి చేతులకు బేడీలతో కోర్టులో హాజరు పరచడాన్ని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల పట్ల పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు.ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాదిపై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మేకల. వెంకటరావు, హనుమంతరావు ఉపాధ్యక్షులు గట్ల. నరసింహారావు,రంజాన్ పాష,ఎడ్లపల్లి. వెంకటేశ్వర్లు, ఉదారు. శ్రీను, యశ్వంత్,ముల్క. వెంకట్ రెడ్డి, ఉయ్యాల.నరసయ్య, దావీదు, గోవర్ధన్, రహీం,జానీ పాషా, మోష, మంద. వెంకటేశ్వర్లు, కోడూరు. వెంకటేశ్వరరావు, రమేష్, కోదండపాణి, శ్రీధర్, నవీన్,చలం, శరత్, హేమలత, శిల్ప, సంధ్య,నాగరాజు, శివకృష్ణ, భీమయ్య, నాగుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన బీడీ కార్మికులు

- 4000 వేల జీవనభృతి కోసం ఇఫ్ట్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్):** కార్మికులం దరికీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటిం చిన దాని ప్రకారం 4000 వేల రూపాయల జీవన భృతి వెంటనే అమలు చేయాలని ఇఫ్టు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సూర్య శివాజీ అధ్యక్షతన నిజామాబాద్ నగరంలో సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కృష్ణ మాట్లాడుతూ బీడీ పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదనీ, కార్మికులకు ఉపాధి కల్పించండి లేదా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవనభృతి యిచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గత సర్కార్ కెసిఆర్ మనకు అనేక ఆంక్షలు విధించి, కార్మికులకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని ఆయన తెలిపారు.భీడీ పరిశ్రమను దెబ్బతీయానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం రకరకాల చర్యలను చేపట్టి, సిగిరేటు కంపెనీలకు ఊడిగం చేస్తుందని ఆయన అన్నారు. మోడీ ఎన్నికల్లో ఉపాధి భద్రత, స్వదేశీ పరిశ్రమల పరిరక్షణ, ప్రతి ఏటా రెండు కోట్ల కొలువులు ఇస్తామని వాగ్దానాలు చేసి, కార్మిక వ్యతిరేక విధానాలతో కార్పొరేట్ కంపెనీలకు సేవ చేసిందని ఆయన తెలిపారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చి కార్మిక హక్కులను కాల రాస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తెలంగాణ అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడలను అమలు చేయడం సాధ్యం కాదని తీర్మానం చేయాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పి.ఎఫ్, ఈఎస్ఐ చట్టాలను కార్మికులకు వర్తింప చేయాలని ఆయన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల మధ్య మత వివాదాన్ని సృష్టిస్తోందని ఆయన తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పాల్గొని మాట్లా డుతూ, ఉపాధి అయిన కాపాడండి లేదా తిండి అయినా పెట్టండని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ మౌలిక సమస్యల పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు. భీడి పరిశ్రమలో ప్రధానంగా ఉన్న మహిళల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి భారీ ప్రదర్శన గా ధర్నాచౌక్ చేరుకొని బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో భీడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ భూమేశ్వర్, గౌరవాధ్యక్షులు భూమన్న, ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ,ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్, పాల్గొని ప్రసంగించారు. యూనియన్ జిల్లా నాయకులు శివకుమార్, పద్మ, సుప్రియ, పోశెట్టి, బాలయ్య, పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయండి




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 15 (సోమవారం) నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్%ఁ% రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం నిర్ణయించింది. సోమవారం జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను తక్షణమే విడుదల చేయాలని, నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు సిర్పా హనుమాన్లు తెలిపారు.30% ఫిట్మెంట్ తో పే డివిజన్ కమిషన్ ని విడుదల చేయాలని, ఇంకా పెండింగ్ లో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని కార్యవర్గం తీర్మానించిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదం మధుసూదన్, జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ, లావు వీరయ్య, బట్టి గంగాధర్, భోజరావు, బన్సీలాల్, రాజేందర్, రాధాకృష్ణ, ప్రసాదు, పురుషోత్తం బోధన్ డివిజన్ అధ్యక్షులు కృష్ణారావు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు బాబా గౌడ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్) :** వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం తేవాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 12,000 పెన్షన్ అమలు చేయాలని, బీడీ, గీతా కార్మికులకు నెలకు 2016 రూపాయలు ఇస్తున్నట్టు వ్యవసాయ కార్మికులకు కూడా అందిం చాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఏఐ పీకేఎంఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చంద్రపుసాయ గౌడ్, జి కిషన్‌లు మాట్లా డుతూ అధికారిక లెక్కల ప్రకారం దేశంలో 59 శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తు న్నారని తెలిపారు. ఆస్తులు లేని 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులే ఉన్నారని కాబట్టి శ్రమను నమ్ముకుని జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు చాలీచాలని నేత్రములతో బతుకుతున్నా రని తెలిపారు.రోజు రోజు పెరుగుతున్న నిత్యవసర ధరలకు 600 రూపాయల కూలీలు పెం చాలని ఈ విషయం భారత ప్రధానికి మాత్రం చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఉంద'న్నారు. కార్పొరేట్లకు 10 ఏళ్లలో 30 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేయడం, వ్యవసాయ కార్మి కుల సంక్షేమానికి పూనుకోకుండా ఎగనామం పెట్టడం సిగ్గుచేటన్నారు. సమగ్రమైన వ్యవసాయ కార్మికుల చట్టం తెచ్చి 50 సంవత్సరాల పాయపడిన వారికి నెలకు పదివేల రూపాయల చొప్పున పెన్షన్ అందించాలని, రోగాలకు వర్తించే హెల్త్ కార్డు అందించాలని, ఇళ్ళ నిర్మాణానికి తలంకేటంచి పది లక్షల రూపాయల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు గంగన్న, రాజేశ్వర్, గంగమల్లు, అశోక్, నజీర్,సాయిబబా, మోహన్, పోశెట్టి ,ఓడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్‌కు శ్రద్ధాంజలి ఘటించిన బిసి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్) :** దివంగత మాజీ మంత్రి డి. శ్రీనివాస్ కు బిసి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. సోమవారం నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో డీఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి. శ్రీనివాస్ జిల్లా కు చేసిన ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, ధర్మపురి సురేందర్, బిసి ఉద్యోగ సంఘం నాయకులు ఆకుల ప్రసాద్, చిట్టి నారాయణరెడ్డి, కరిపె రవీందర్, చంద్రమోహన్,బాలభవన్ ప్రభాకర్ బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె రవి కుమార్,కొట్టూరు రమేష్, విజయ్ కుమార్, రమణస్వామి, బసవ తదితరులు పాల్గొన్నారు.

# ఇక అభివృద్ధిపై ఫోకస్ పెడదాం..

- కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం
- కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత తీసుకుంటా
- ఏ కుల సంఘమైనా ఆ కుల పేదలను ఆదుకుంటేనే ఆ సంఘాలకు మనుగడ
- సిరిసిల్లలో మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపం అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్):** ఎన్నికలైపోయినయ్. ఇకపై ఒకరినొకరు తిట్టుకోవడం బంద్ చేద్దాం. రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధిపైనే ఫోకస్ చేద్దాం. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు, పట్టణాలు అబివృద్ధిచెందితేనే రాష్ట్రం,దేశంఅభివృద్ధి సాధ్యం. ఈవిషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం" అని కేంద్రహెూంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ అన్నారు. ఈరోజు సిరిసిల్లకు విచ్చేసిన బండి సంజయ్‌కు బీజేపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపానికి విచ్చేసి రూ.10 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అబివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ మండపం ఆవరణలో మొక్కనాటారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ ను సంఘం నాయకులు సన్మానించారు.బండి సంజయ్ ఏమన్నారంటే.కుల సంఘం ఆఫీస్‌ను నిర్మిస్తే ఆ సంఘంలోని నాయకులకే ఉపయోగపడుతోంది. కానీ కుల సంఘాల తరపున కళ్యాణ మండపాలు నిర్మిస్తే ఆ కులంలోని ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతోంది. ఇలాంటి వాటికి మాత్రమే ఎంపీ లాడ్స్ నిధులిస్తున్నా. ఏ కుల సంఘమైనా సరే ఆ కులంలోని పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకున్నప్పుడు మాత్రమే కుల సంఘాలకు మనుగడ ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నేను మీలో ఒకడిని, మున్నూరు కాపు సంఘం చేపట్టే ప్రజోపయోగ పనులకు తనవంతు పూర్తి సహాయ సహకారాలందించేందుకు సిద్దంగా ఉన్నా. మున్నూరుకాపు సంఘం పెద్దల ప్రతిపాదన మేరకు కంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తా. రెండోసారి ఎంపీగా అత్యదిక మెజారిటీతో గెలిపించడంలో సిరిసిల్ల జిల్లా ప్రజల భాగస్వామ్యం ఉంది. రెండోసారి గెలవడంవల్లే మోదీ కేబినెట్ లో చోటు దక్కింది. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యం, రవాణా, జాతీయ రహదారులు, రైల్వేశాఖలతోపాటు సంక్షేమ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆయారంగాల నుండి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.కానీ ఒక్కటి గుర్తుంచుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందు తాయి. కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్రానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించే బాధ్యత నేను తీసుకుంటా. ఎన్నికలైపోయినయ్. ఇకపై ఒకరినొకరు తిట్టుకోవడం బంద్ చేద్దాం. రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధిపైనే ఫోకస్ చేద్దాం. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యం. ఈ విషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం. అందరూ సహకరించాలని కోరుతున్నానన్నారు.

## విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల,జూలై08(నినాదం న్యూస్):** విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని జగిత్యాల జిల్లా విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గ సభ్యులు కలిశారు.గత తెలంగాణ ప్రభుత్వంలో 121 జీవో ప్రకారంగా ఆశాస్త్రీయంగా విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వ్యవస్థను రద్దు చేశారని, ఆ జీవోను రద్దు చేస్తూ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లను యధావిధిగా గతంలో ఉన్నటువంటి శాఖల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. వీఆర్వో జేఏసి జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు వినతిపత్రం అందజేయగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సిఎం రేవంత్ రెడ్డి, సంబంధించిన రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని, అసెంబ్లీ లో సైతం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే సంజయ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజయ్య, కార్యదర్శి బంధ తిరుపతి, రాష్ట్ర జేఏసీ మెంబర్ సంజీవ్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత

**నూతన చైర్మన్‌కు మురికి పూర్ణిమ శుభాకాంక్షలు**



**జమ్మికుంట, జూలై 8 (నినాదం న్యూస్) :** తెలం గాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కాల్వ సుజాతను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమా. పూర్ణిమ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఒక మహిళకు సముచిత స్థానం కల్పించడం సంతోషంగా ఉందని నూతనంగా ఎన్నికైన కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ఆర్యవైశ్యుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి వైశ్య కమ్యూనిటీకి న్యాయం చేయాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. వైశ్యుల సమస్యల పట్ల అవగాహన కలిగిన కాల్వ సుజాత తన పదవి కాలంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కొరకు ప్రయత్నం చేసి ఆర్యవైశ్యుల చిరకాల కోరికను నెరవేర్చాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజావాణి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

**కలెక్టర్ సత్య ప్రసాద్**




జగిత్యాల,జూలై 08(నినాదం న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, రఘువరన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 58 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, రఘువరన్, జగిత్యాల, కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డిఒలు, మధు సుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా కల్చరల్ ఫీయిష్టా

**ఘనంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్):** కళల ద్వారా ఆనందోత్సహం ఒత్తిడి నుండి ఉపశమనం కల్గుతుందని తద్వారా కళల గూర్చి అవగహన వస్తుందని డావి. నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత దేశారాజ్పుల్లిలోని ఒక ప్రవేట్ వేడుక మందిరంలో ఉత్సహంగా నిర్వహించి నటువంటి అల్ఫోర్స్ కల్చరల్ ఫీయిష్ట వా వేడుకలకు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ, ప్రతిఒక్కరు కళలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని కోరారు తద్వారా వివిధ పోటీలలో పాల్గొనేందుకు ఆవకాశాలు వస్తాయిని చెప్పారు. విద్యార్థులు విధిగా వివిధ కళల గూర్చి నేర్చుకోవడమే కాకుండా వాటి పట్ల శ్రద్ధ వహించి నిత్యం సాధనచేసి పట్టు సాధించి వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటి ఖ్యాతి గడించాలని కోరారు. నేటి కాలంలో చాలా మంది సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపడమే కాకుండా నిత్యం సాధన చేస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉంటున్నారని చెప్పారు.విద్యార్థులల్లో ఒత్తడిని తగ్గించడానికై పోటీలను స్నేహపూర్వకంగా స్వీకరించటానికైవివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించండం జరుగుతుందని అందులో భాగంగానే నేడు వినోదాత్మకంగా కళలకు పట్టం కట్టేవిధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని చెప్పారు. ప్రత్యేకంగా వారి పుట్టినరోజు వేడుకలు సైతం పండుగ వాతావరణం ఉట్టిపడేలా చాలా ఆనందంతో ఆప్యాయితతో నిర్వహించినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా కళోత్సవాల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా శుభపరిణామని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆచో ఆచోవో, జుమక, దేవుడా, కుసుకుసు రిమెక్స్, ఓల్జ్ గోల్డ్ నృత్య ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి. డావి ఎన్ఆర్ కేక్ కట్ చేసారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వివధ పరీక్షల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థ సభ్యులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పలు యజమాన్యాలు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఫొటోగ్రఫీలో మల్యాల వాసికి మెడల్



**మల్యాల, జూలై 8 (నినాదం న్యూస్):** కలకత్తాలో నిర్వహించిన ఆర్ట్ ఫోటోగ్రఫీలో మల్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ మండలోజు శ్రీనివాస్ ప్రతిభకు ఎక్సెన్స్ హానర్ అవార్డు తోపాటు ప్రశంస పత్రాన్ని పొందారు.ఈ మేరకు సోమవారం కేంద్రమంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని మండల శ్రీనివాస్ అందుకున్నారు. గతంలో ఉత్తమ ఫోటోగ్రఫీ విభాగంలో అనేక అవార్డులు, ప్రశంస పత్రాలు పొందిన మండల శ్రీనివాస్‌కు మరో ప్రశంసపత్రం, మెడల్ రావడం పట్ల మల్యాల మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జమ్మికుంటలో ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు




- పేదల పాలిటి పెన్నిధి డాక్టర్ వైఎస్ఆర్
- ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ సజీవం
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్

**జమ్మికుంట, జూలై 8 (నినాదం న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాడని అన్నారు, అంతేకాకుండా రైతులకు 9 గంటల పాటు ఉచిత విద్యుత్తు అందించి రైతులకు అండగా నిలిచారని వారు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో విద్యార్థులకు ఫీజు రియాబర్స్మెంట్ స్కాలర్షిప్పుల తోపాటు 108 వాహనాన్ని ప్రవేశపెట్టిన మహనీయుడు డాక్టర్ వైఎస్ఆర్ అని అన్నారు. పేద ప్రజలకు కడుపు నిండా తిండి పెట్టాలని మంచి ఉద్దేశంతో 9 రకాల వస్తువులతో కలిపి రేషన్ బియ్యాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వారు కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి గురించి చెప్పుకుంటూ పోతే చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న మహెూన్నతమైన వ్యక్తి అని అలాంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ సజ్జు కౌన్సిలర్లు దిడ్డి రాము, నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ నాయకులు ఎండి రంజాన్ దొడ్డే నవీన్ పాతకాల రమేష్ రోమాల రాజు కుమార్ క్యాట్ల అశోక్ దొడ్డ శ్రీకాంత్ శంకర్ పాతకాల అనిల్ మహమ్మద్ అస్రాఫ్ అనిల్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్‌గా భాద్యతలు స్వీకరించిన నరేందర్ రెడ్డి

**అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తా**
**నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్):** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి సోమవారం పదవీ భాధ్య తలు స్వీకరించారు.సుడా వైస్ చైర్మన్ గా ఉన్న అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కోమటిరెడ్డి చార్జి ఇచ్చారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,జీవన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యం, విప్‌లు లక్ష్మణ్ కుమార్,ఆది శ్రీనివాస్, విజయరమణా రావు, మక్కాన్ సింగ్ రాజ్ టాగూర్ తది తరులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.సుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలతో పాటు నగరంలో విలీనమైన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్త,నాయకులకు అందుబా టులో ఉండి వారు తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. వైయస్ఆర్ జయంతి రోజు భాధ్యతలు తీసుకోవడం శుభపరిణామం అని నరేందర్ రెడ్డి అన్నారు.నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## బోర్ వెల్ ప్రారంభం




**మల్యాల, జులై 8 (నినాదం న్యూస్):** మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన బోర్‌వెల్‌ను సంస్థ డైరెక్టర్ ప్రీతా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు నీటి కొరతను అధిగమించేందుకు బోర్ వెల్ వేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తక్కలపల్లి మాజీ సర్పంచ్ మరాటి లక్ష్మీనారాయణ, ఫాతిమా నగర్ సొసైటీ కోఆర్డినేటర్ దీప్తి, వేలంగిని, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాసరెడ్డి, రమేష్, రూప, స్రవంతి, మౌనిక తోపాటు సుమారు 80 మంది స్థానిక ఎస్సీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## కామర్స్ అక్షరాస్యత ప్రతిఒక్కరికి అవసరం

**అసిస్టెంట్ ప్రొఫెసర్ బల్లూరి మహేందర్ రావు.**



**జమ్మికుంట, జూలై 8 (నినాదం న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్యాకల్టీ ఫోరం సమావేశాలను ఫోరం కన్వీనర్ ఎడమ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. మూడవ సమావేశంలో భాగంగా కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బల్లూరి మహేందర్ రావు "సుస్థిర జీవనానికి వాణిజ్య శాస్త్ర భావనలు" అనే అంశంపై ప్రసంగించారు. మొదటగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ప్రసంగిస్తూ నిత్యజీవితంలో కామర్స్ అక్షరాస్యత ప్రాముఖ్యత గురించి వివరించారు. తెలుగు అధ్యాపకులు, రేన ఈశ్వరయ్య వక్తను సభకు పరిచయం చేశారు. సమావేశంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థులు కూడా పాల్గొన్నారు. కంపెనీకి, పరిశ్రమకు బేధాలు, వాణిజ్య శాస్త్ర కారకాలు, ప్రత్యక్ష పన్నులు, పరోక్ష పన్నులు, జీఎస్టీ, క్యాపిటల్ గెయిన్స్ పై టాక్స్, ఇన్కమ్ టాక్స్, స్టాక్ మార్కెట్ కు సంబంధించిన ప్రాథమిక విషయాలపై సుదీర్ఘ ప్రసంగంలో అధ్యాపకులు, విద్యార్థులు అనేక ప్రశ్నలను అడిగి చర్చలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, శ్రీమతి సుజాత, స్వరూప రాణి, శ్రీలత,సువర్ణ,సుష్మ, మమత, రామ్మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రకాష్, రమేష్, సాయి కుమార్, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్





**జగిత్యాల,జూలై 08(నినాదం న్యూస్):** సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ని ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మీరు ఏమైనా ఆవిష్కరణ చేసివుంటే, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌కు అన్నివివరాలు టిఎస్ఐసి వాట్సాప్ నెంబర్‌కు o91 9100678543 ఆవిష్కరణ పూర్తి వివరాలు పంపించగలరని ఆయన తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రఘువరన్,ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్,శ్రీనివాస్,కలెక్టరేట్ ఏవో హనుమంతరావు, ఈ డిస్టిక్ మేనేజర్ మమత, డిస్టిక్ ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జలంధర్ పాల్గొన్నారు.

## ఆలయ భూముల కౌలు బహిరంగ వేలం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 8 (నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్టణం శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయం కు చెందిన భూములను తేదీ 11-07-2024 ఉదయం 10:30 ఆలయ ఆవరణలో బహిరంగ వేలం ద్వారా రెండు సంవత్సరములకు కౌలు వేలం పాట నిర్వహించినట్లు ఆలయ ఈవో లక్ష్మణ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు .ఆసక్తి గలవారు పదివేల రూపాయలు డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. దేవాలయానికి బకాయిలు ఉన్నవారు వేలంపాటకు అనర్హులని తెలిపారు.

## పత్తి విష్ణువర్ధన్ రెడ్డి మృతి బాధాకరం


**జర్నలిస్ట్ విష్ణు దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి. ప్రణవ్.**




**జమ్మికుంట, జూలై 8 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి సోదరుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని మానకొండూరు శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మృతిచెంది సోమవారం రోజుకు 11 రోజులు కాగా వారి దశదిన కర్మను జమ్మికుంట పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడు పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చేసిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి ఆకస్మిక మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అతి చిన్న వయసులోనే విష్ణువర్ధన్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గంలో ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు జన బాంధవుడు వైయస్ రాజశేఖరరెడ్డి

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**



మన మధ్య లేనప్పటికీ వారి ఆలోచన విధానం, మనం ఆచరణలో పెట్టినప్పుడే అదే వారికి మనం ఇచ్చే ఘన నివాళి

**జగిత్యాల, జూలై 8 (నినాదం న్యూస్):** దివంగత ముఖ్యమంత్రి, రైతు జన బాంధవుడు, రైతులు, వ్యవసాయ రంగం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల, ఆయన చిత్తశుద్ధి ఆలోచన ఆచ రణలో పెట్టారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి తనకు ఆత్మీయ అనుబంధం ఉండేదని తెలి పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, హయాంలో వారితో కలిసి మంత్రిగా పదవి బాధ్యతలు నిర్వహించే అవకాశం వచ్చింది అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వారితో కృషి చేశానన్నారు. పెద్దమనిషి, భౌతికంగా అన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో తోడ్పాటును అందించిన మహా నేత డాక్టర్ వైయస్ఆర్ అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయో గపడ్డాయన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథకం,108 అంబులెన్సులు ప్రజలకు ఎంతగానో సేవలం దిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేబీ క్యారెట్స్‌తో మెరిసే చర్మం సొంతం



ఎన్నో పోషకాలతో, క్రంచీగా, టేస్టీగా ఉండే బేబీ క్యారెట్స్ పలు ఆరోగ్య ప్రయో జనాలు అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బేబీ క్యారెట్స్ అంటే చిట్టి, పొట్టి అనో మరో వెరైటీ అనో కాదు..రెగ్యులర్ క్యారెట్స్‌నే చిన్న పీస్‌లుగా కట్ చేసి, తొక్క తీసి బ్యాగ్‌లో వేసుకుని ఎప్పుడు కావాలంటే అప్పుడు స్నాక్స్‌గా తీసుకోవచ్చు. కూరగాయలను ఇష్టపడే వారు సలాడ్స్ రూపంలోనూ వీటిని తీసుకోవచ్చు. బేబీ క్యారెట్స్‌తో ఆరోగ్యంతో పాటు మెరిసే చర్మం సొంతమ వుతుంది. వారానికి మూడు సార్లు బేబీ క్యారెట్స్ తీసుకుంటే ఆరోగ్యంతో పాటు చర్మంపై సానుకూల ప్రభావం కనిపిస్తుందని నూతన అధ్యయనం వెల్లడించింది. క్యారెట్స్‌లో ఉండే కెరొటెనాయిడ్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉండే ఫ్రీ రాడికల్స్‌ను తగ్గిస్తాయి. కాలుష్య కారకాలు, ఆక్సిడేటివ్ స్ట్రెస్ వంటి సమస్యలను నిరోధిస్తాయి. శరీరం వ్యాధుల బారినపడకుండా కాపాడటంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని క్యారెట్స్ సంరక్షిస్తాయి. క్యారెట్స్‌లో పుష్కలంగా లభించే కెరోటీన్స్, విటమిన్ ఏ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇంకా క్యారెట్స్‌తో కలిగే ప్రయోజనాలు పరిశీలిస్తే..చర్మ ఆరోగ్యం, కంటి చూపు మెరుగుదల. దంత సంరక్షణ, గుండె ఆరోగ్యం పదిలం

### వర్షాకాలంలో పసుపు పాలు తాగితే లభించే బెనిఫిట్స్ ఇవే..



వర్షాకాలంలో ఎప్పుడు ఎటువంటి అనారోగ్యం వస్తుందో తెలియని పరిస్థితి. ఒకవైపు వర్షం కురుస్తుండటంతో మరోవైపు ఆఫీసుకు వెళ్లాలంటే బద్ధకించే పరిస్థితి ఉంటుంది. తప్పని సరి పరిస్థితులు బ్యాగు భుజానికి తగిలించు కుని బయలుదేరితే.. మధ్యలోకి రాగానే వచ్చే వర్షంలో తడిసి ఆఫీసుకు చేరుకుం టాం. ఇలా వర్షంలో తడవడం వల్ల జలుబు చేస్తుంది.. అటుపై జ్వరం వస్తుంది. జ్వరం వస్తే మెడికల్ లీవ్ పెట్టొచ్చు. కానీ ఎక్కువ రోజులు సిక్ అయ్యే పరిస్థితి రావద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు. రోజువారీగా వంటకాల్లో వాడే పసుపులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో తరుచుగా వైరల్ ఇన్ ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, నేత్ర సమస్యలు వస్తుంటాయి. పసుపు పాలల్లో కలిపి తీసుకుంటే అందులో ఔషధ గుణాలు రెట్టింపవుతాయని పలు పరిశోధనల్లో తేలింది. పాలలోని పోషకాలు, పసుపులోని ఔషధగుణాలు కలగలిపి అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. కనుక ప్రతి రోజూ ఒక గ్లాస్ పాలల్లో ఒక స్పూన్ పంచదార, చిటికెడు పసుపు కలుపుకుని తాగితే పలు బెనిఫిట్లు ఉంటాయి. పసుపులో యాంటి సెప్టిక్, కర్కు మిన్ అనే పోషకాలు ఎక్కువ. పాలల్లో పసుపు కలిపి తీసుకోవడంతో ఊపిరితిత్తుల్లో కఫం కరిగిపోయి శ్వాస తీసుకోవడం తేలికవుతుంది. ముక్కు దిబ్బడతో తల పట్టేస్తే వేడివేడిగా పసుపు కలిపిన పాలు తాగితే రిలీఫ్ పొందొచ్చు. యాంటీ యాక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా గల పసుపు తల నొప్పి, ఇతర నొప్పుల నుంచి రిలీఫ్ లభిస్తుంది. మహిళలు నెలసరి వేళ అధిక రక్త స్రావం సమస్యతో బాధ పడుతుంటారు. అటువంటి వారికి పసుపు కలిపిన పాలు మంచి ఔషధం. శరీరంలో విడుదలయ్యే హార్మోన్ల వల్ల పొత్తి కడుపులో నొప్పి, ఇతర ఒంటి నొప్పులతో బాధ పడుతుంటారు. ఈ సమస్యల నుంచి రిలీఫ్ కావాలంటే రోజూ క్రమం తప్పకుండా పసుపు కలిపిన పాలు తాగితే అతి తక్కువ టైంలోనే రుతుస్రావ బాధలు తగ్గుతాయి. నిద్రలేమితో బాధ పడుతున్న వారికీ పసుపు కలిపిన పాలు స్లీపింగ్ టానిక్. పాలల్లోని సెరటోనిన్, మెలటోనిన్ లు, పసుపులోని వైటల్ న్యూట్రియెంట్స్ కలిసి మానసిక ఒత్తిడి తగ్గించడంతో హాయిగా నిద్ర పోవచ్చు.

# ఈ ఆహార పదార్ధాలతో క్యాన్సర్ ముప్పు

అవని



కొన్ని రకాల ఆహార పదార్ధాలతో నిర్దష్ట రకాల క్యాన్సర్ బారినపడే ముప్పు అధికమని పలు అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. మనం ఆరోగ్యకర ఆహారాలను తీసుకుంటూ క్యాన్సర్ ముప్పును పెంచే ఆహార పదార్ధాలకు దూరంగా ఉండటం ద్వారా ప్రాణాంతక వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఆహారంలో అధికంగా కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, నట్స్ ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు. ప్రాసెస్డ్ ఆహారం, మద్యం, గ్రిల్డ్ ఫుడ్ వంటి ఆహారాలకు దూరంగా ఉండటం మేలు. ప్యాకేజ్డ్ ప్రాసెస్డ్ మీట్ ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు అధిక ఉప్పు వాడతారని వీటిని అధికంగా తీసుకునేవారిలో కొలొరెక్టల్, బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు పొంచిఉందని పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. ఇక అధికంగా వేయించిన పదార్ధాలకు దూరంగా ఉండాలి. వీటి ద్వారా క్యాన్సర్‌తో పాటు టైప్ 2 మధుమేహం, గుండె జబ్బుల ముప్పు కూడా అధికమేనని పలు అధ్యయనాలు స్పష్టం చేశాయి. షుగర్ అధికంగా ఉండే సోడాలు, వైట్ బ్రెడ్, వైట్ పాస్తా వంటి అధిక రిఫైన్డ్ ఆహారాలతో క్యాన్సర్ ప్రమాదం పొంచిఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల వద్ద గ్రిల్ చేసే మాంసం, ఇతర ఆహర పదార్ధాలు క్యాన్సర్ ముప్పును పెంచుతాయని చెబుతున్నారు. ఇక క్యాన్సర్ ముప్పు పెంచే ఆహార పదార్ధాలను పరిశీలిస్తే.. ప్రాసెస్డ్ మీట్స్, ఫ్రైడ్ ఫుడ్, షుగర్, రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్, ఆల్కహాల్, ట్రాన్స్‌ఫ్యాట్స్, గ్రిల్డ్ ఫుడ్

# జాగ్రత్తగా లేకపోతే అంతే సంగతి..!

## ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ సమస్య బాధితులే..!



ప్రస్తుతం జీవనశైలిలో మార్పులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పలువురు పలు దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నారు. ఇందులో కాలేయ సంబంధిత సమస్యలు ఒకటి. ఇందుకు సంబంధించిన షాకింగ్ డేటాను కేంద్రమంత్రి వెల్లడించారు. న్యూఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి జితేంద్ర సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి మూడో వ్యక్తికి ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. మధుమేహం, ఇతర జీవక్రియల రుగ్మతలతో వచ్చే ఈ వ్యాధి ప్రమాదం మద్యం తాగని వారిలోనూ వేగంగా పెరుగుతుదన్నారు. పాశ్చాత్య దేశాలు, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ కేసులు చాలా వరకు ఊబకాయుల్లో కనిపిస్తున్నాయన్నారు. అయితే, భారతదేశంలో ఊబకాయం లేనివారిలో 20శాతం మంది కూడా బాధితులుగా మారారన్నారు. ఈ కాలేయ వ్యాధికి సకాలంలో చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన, ప్రాణాంతక సమస్యలకు కూడా దారితీస్తుంది. లివర్ సిర్రోసిస్, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ప్రసంగంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ కాలేయ సిర్రోసిస్ నుంచి కాలేయ క్యాన్సర్ వరకు తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఈ సమస్యను సకాలంలో గుర్తించి.. చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ రెండు రకాలు ఉంటాయి. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్‌కు జీవనశైలి, ఆహారపు అలవాట్లు ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య తక్కువ ఆల్కహాల్ తాగే.. అసలు తాగని వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. ఈ సమస్య కారణంగా కాలేయంలో చాలా కొవ్వు పేరుకుపోవడం మొదలవుతుంది. దాంతో సాధారణ పనితీరును ప్రభావితం చేస్తుంది. ఊబకాయం ఉన్నవారిలో ఎన్ఏఎఫ్ఎల్‌డీ కేసులు తరుచుగా కనిపిస్తాయి. కాలేయంలో కొవ్వు ఏర్పడటానికి కారణం ఏమిటో నిపుణులకు ఖచ్చితంగా తెలియదు. జీవనశైలిలోని మార్పులు ప్రమాదాన్ని పెంచుతాయి. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ప్రారంభ దశలో సాధారణంగా ఎలాంటి లక్షణాలు కనిపించవు. అయితే, కాలక్రమేణా అలసట, బాగా అనిపించకపోవడం, కడుపు ఎగువ కుడి భాగంలో నొప్పి, అసౌకర్యం కలిగే సమస్య కనిపిస్తుంది. వ్యాధి ముదిరే కొద్దీ చర్మం దురద, పొట్ట వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కాళ్ల వాపు.. తరుచుగా కామెర్లు రావడం తదితర సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండడం అవసరం. తీవ్రమైన కాలేయ సంబంధిత వ్యాధులను నివారించేందుకు బరువును అదుపులో ఉంచుకోవడం చాలాముఖ్యమని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. ఆల్కహాల్, చక్కెర, ఉప్పు తీసుకోవడం తగ్గించండి. సోడా, స్పోర్ట్స్ డ్రింక్స్, ప్యాక్డ్ జ్యూస్‌లు, ఇతర తీపి పానీయాలు మితిమీరి తీసుకోవడంతో ఫ్యాటీ లివర్ బాధితులుగా మారే అవకాశాలుంటాయని పలు అధ్యయనాలు పేర్కొంటున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు.. కాలేయ సంబంధిత వ్యాధులను నివారించేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

నినాదం మార్కెట్

## మండే బ్లూస్ మాదిరిగా టమాటా కష్టాలు

### సెంచరీకి చేరువలో కిలో టమాటా



మండే బ్లూస్ మాదిరిగా మళ్లీ టమాటా కష్టాలు వచ్చేశాయి. రోజువారీ కూరల్లో టమాటాల వాడకం తప్పనిసరి. సకాలంలో వర్షాలు కురవక పోగా హీట్ వేవ్ వల్ల వేసిన టమాటా తోటల నుంచి దిగుబడి తగ్గడంతో టమాటాలకు గిరాకీ పెరి గింది. దీంతో ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై మెట్రో నగరాలతోపాటు పలు నగరాలు, పట్టణాల్లో కిలో టమాటా ధర సుమారు రూ.90 పలుకుతోంది. ఒకవైపు, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఆర్బీఐ ప్రయత్నాలు చేస్తుంటే.. మరోవైపు అకస్మాత్‌గా టమాటా ధరలు పెరిగి పోవడంతో ఆహార వస్తువుల విభాగంలో అనిశ్చితి నెలకొంది. హీట్ వేవ్ పరిస్థితుల నేపథ్యంలో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతోపాటు దేశంలోని పలు ప్రాంతాల్లో టమాటాలు కొనుగోలు చేసే వారి జేబులకు చిల్లు పడుతోంది. టమాటాల దిగుబడి తగ్గడంతోపాటు సరఫరా వ్యవస్థలో ప్రతికూల ప్రభావం పడుతున్నదని చెబుతున్నారు. టమాటా ఎక్కువగా పండించే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతల వల్ల రబీ సీజన్ పంట దిగుబడి తగ్గిపోయింది.. ఫలితంగా మార్కెట్లోకి వస్తున్న టమాటాలు 35 శాతం తగ్గాయని ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ పేర్కొంది. మరోవైపు ఈశాన్య రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లో కుండపోత వర్షాలు కురుస్తుండటంతో రోడ్లు దెబ్బ తిన్నాయి. తత్ఫలితంగా ప్రధాన కేంద్రాలకు టమా టాల సరఫరా తగ్గిపోయిందని చెబుతున్నారు. దీంతో టమాటాల ధర పెరిగిందని అంటున్నారు. నెలరోజుల క్రితం రూ.35 పలికిన కిలో టమాటాలు.. ఈ నెల ఏడో తేదీన 70 శాతానికి పైగా వృద్ధి చెంది రిటైల్ మార్కెట్లో రూ.59.87 పలుకు తున్నాయి. అమెజాన్ ఫ్రెష్, స్విగ్గీ, జెప్టో వంటి ప్రముఖ డిజిటల్ సర్వీసెస్ సంస్థల్లో కిలో టమాటాలు రూ.80-90 పలుకుతున్నాయి. సెంటర్ ఫర్ ఎకన మిక్ డేటా అండ్ అనాలసిస్ (సీఈడీఏ) నివేదిక ప్రకారం గత మే నెల నుంచి క్రమంగా టమాటాల ధర పెరుగుతోంది. ఈ నెల ఐదో తేదీ నాటికే దేశవ్యాప్తంగా కిలో టమాటా ధర రూ.59.88 పలికింది. ఉత్తర భారత రాష్ట్రాల్లో కిలో టమాటా రూ.50 పలికితే.. ఈశాన్యంలో రూ.71,, పశ్చిమ భారతంలో రూ.60.5, దక్షిణ భారత రాష్ట్రాల్లో రూ.60 పలుకుతోంది. గతేడాది కూడా భారీ వర్షాలు, పోటెత్తిన వర్షాలతో కిలో టమాటా ధర రూ.350 పలికిన సంగతి తెలిసిందే. టమాటాలు, ఉల్లిగడ్డ, ఆలుగడ్డ ధరలు పెరిగిపోవడంతో గత నెలలో ప్రతి ఒక్క ఇంట్లో 10శాతం ఖర్చులు పెరిగాయని క్రిసిల్ తెలిపింది. టమాటా ధరలు 30 శాతం పెరిగితే, ఉల్లిగడ్డ ధరలు 60 శాతం వరకూ దూసుకెళ్లాయి. మరోవైపు బంగాళాదుంప 59 శాతం పెరగడంతో ఇండ్లలో కూరల తయారీ కష్టంగా మారిందన్న విమర్శలు ఉన్నాయని క్రిసిల్ తెలిపింది.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఆసియా మార్కెట్లలోని ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపించాయి. ఫలితంగా మార్కెట్ల నష్టాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 79,915.00 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. చివరకు వరకూ ఏ దశలోనూ సూచీలు కోలుకోలేదు. ఇంట్రాడేలో 80,067.46 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఒక దశలో 79,731.83 పాయింట్ల కనిష్ఠానికి చేరింది. చివరకు 36.22 పాయింట్ల నష్టంతో 79,960.38 స్థిరపడింది. నిఫ్టీ క్రితం సెషన్‌తో పోలిస్తే స్వల్ప లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి నష్టాల్లోకి వెళ్లింది. ఆఖరి సెషన్‌లో స్వల్పంగా కోలుకున్నది. చివరకు 3.30 పాయింట్ల నష్టంతో 24,320.55 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,570 షేర్లు పురోగమించగా, 1988 షేర్లు క్షీణించాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌యూఎల్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లాభపడ్డాయి. దివీస్ ల్యాబ్స్, టైటాన్ కంపెనీ, బీపీసీఎల్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. రంగాలవారీగా పరిశీలిస్తే.. క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్ 0.6-1.5 శాతం పెరిగాయి. ఆటో, బ్యాంక్, హెల్త్‌కేర్, మెటల్, రియల్టీ, పవర్, టెలికాం 0.4-0.8 శాతం పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్పంగా నష్టాల్లో ముగిశాయి.

### 50-ఎంపీ కెమెరా.. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ప్రాసెసర్‌తో సీఎంఎఫ్ ఫోన్1 ఆవిష్కరణ..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ నథింగ్ తన సబ్ బ్రాండ్ సీఎంఎఫ్ భారత్ మార్కెట్లోకి తన సీఎంఎఫ్ ఫోన్ 1 సోమవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 5జీ ఎస్వోసీతో వస్తున్న సీఎంఎఫ్ ఫోన్ 1 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. సీఎంఎఫ్ ఫోన్ 1ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.17,999లకు లభిస్తుంది. బ్లాక్, బ్లూ, లైట్ గ్రీన్, ఆరెంజ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ ఫోన్. ఈ నెల 12 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్, సీఎంఎఫ్ వెబ్ సైట్, రిటైల్ పార్టనర్స్ షాపుల్లో లభిస్తుంది. స్పెషల్ బ్యాంక్ ఆఫర్లతో ఇంట్రడ్యూసరీ ఆఫర్ కింద బేస్ వేరియంట్ రూ.14,999, టాప్ ఎండ్ మోడల్ రూ.16,999లకు సొంతం చేసుకోవచ్చు. తొలి వంద మంది కస్టమర్లకు సీఎంఎఫ్ బడ్స్ ఫ్రీగా లభిస్తాయి. ఈ నెల తొమ్మిదో తేదీన బెంగళూరులోని లులూ మాల్‌లో కస్టమర్లకు లిమిటెడ్ యూనిట్లు అందుబాటులో ఉంటాయి. సీఎంఎఫ్ ఫోన్ 1 ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ నథింగ్ ఓఎస్ 2.6 వర్షన్ మీద పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఆండ్రాయిడ్ అప్ డేట్స్, మూడేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 120 హెర్ట్జ్ అడాప్టివ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల ఫుల్ హెచ్డీ ం (1080ఐ2400 పిక్సెల్స్) అమోలెడ్ ఎల్‌టీపీఎస్ డిస్ ప్లే కలిగి ఉంటది. 395 పీపీఐ పిక్సెల్ డెన్సిటీ, 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 2000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటది. సీఎంఎఫ్ ఫోన్ 1 ఫోన్ ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 5జీ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 8 జీబీ ర్యామ్‌తో వస్తున్న ఈ ఫోన్‌లో వర్చువల్‌గా 16 జీబీ వరకూ ర్యామ్ పెంచుకోవచ్చు. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ అన్ స్పెషిఫైడ్ సోనీ సెన్సర్ ఎలాంగ్ విత్ సపోర్ట్ ఫర్ ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్), 2ఎక్స్ జూమ్ తో పోర్ట్రైట్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16 మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. 256 జీబీ వరకూ ఇన్ బిల్ట్ స్టోరేజీ ఆప్షన్ తోపాటు 2 టీగా బైట్ల వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవడానికి మద్దతుగా ఉంటుంది. 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై, బ్లూటూత్ 5.3, యూఎస్బీ టైప్ సీ-పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. బయో మెట్రిక్ అథంటికేషన్ అండ్ సెక్యూరిటీ కోసం ఆప్టికల్ ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉంటుంది. 33వాట్ల ఫాస్ట్ చార్జింగ్, 5వాట్ల రివర్స్ వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నదీ సీఎంఎఫ్ ఫోన్ 1. సింగిల్ చార్జింగ్ తో రెండు రోజుల వరకూ బ్యాటరీ లైఫ్ ఉంటుంది. 20 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ అవుతుంది.

## వనీలా క్రీమ్ కలర్‌లో మోటరోలా ఎడ్జ్ 50 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



చైనా టెక్నాలజీ దిగ్గజం లెనోవో అనుబంధ సంస్థ మోటరోలాతన మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ కొత్త కలర్ ఆప్షన్‌లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. గత ఏప్రిల్ నెలలోనే భారత్ మార్కెట్లోకి ఎంటరైన మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ బ్లాక్ బ్యూటీ, ల్యాక్స్ లావెండర్, మూన్ లైట్ పెరల్ రంగుల్లో లభిస్తుంది. తాజాగా వనీలా క్రీమ్ కలర్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంది. 144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 1.5కే పోలెడ్ కర్వ్డ్ డిస్ ప్లే, క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్ తో పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, 125వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్, మోటరోలా ఇండియా వెబ్‌సైట్‌లో మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ సేల్స్ ప్రారంభం అయ్యాయి. 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.35,999 పలుకుతోంది. మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెల్లో యూఐ ఓఎస్ వర్షన్‌పై పని చేస్తుంది. హెచ్ డీఆర్ం మద్దతుతో 2000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల 1.5 కే పోలెడ్ కర్వ్డ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 50-ఎంపీ ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) సపోర్ట్, 13 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ సెన్సర్ కెమెరా, 10-ఎంపీ టెలిఫోటో షూటర్ విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ అండ్ ఓఐఎస్ సపోర్ట్‌తోపాటు సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-ఎంపీ సెన్సర్ కెమెరా ఉన్నాయి. 125 వాట్ల వైర్డ్, 50వాట్ల వైర్ లెస్ టర్బో పవర్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్. 12 జీబీ ర్యామ్ వేరియంట్ ఫోన్ 125వాట్ల చార్జర్, 8 జీబీ ర్యామ్ వేరియంట్ ఫోన్ 68వాట్ల చార్జర్ తో వస్తున్నాయి.

## హెచ్‌సీఎల్ టెక్ చైర్‌పర్సన్ రోష్నీ మల్హోత్రాకు ప్రతిష్టాత్మక అవార్డు



పారిశ్రామిక దిగ్గజం, హెచ్‌సీఎల్ టెక్ చైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రాకు ఫ్రాన్స్ ప్రభుత్వ అత్యున్నత పౌరపురస్కారం లభించింది. వ్యాపార ప్రపంచానికి అందించిన సేవలతో పాటు ఫ్రాన్స్, భారత్ మధ్య ఆర్థిక సంబంధాల బలోపేతానికి చూపిన చొరవకు గాను రోష్నీ మల్హోత్రాకు చెవలియర్ నైట్ ఆఫ్ ది లిజియన్ ఆఫ్ హానర్ లభించింది. సామాజిక, పర్యావరణ అంశాలపైనా మల్హోత్రా పనిచేశారు. ఫ్రాన్స్‌కు అద్భుతమైన సేవలు అందించిన వారికి వారి జాతీయతతో నిమిత్తం లేకుండా ఈ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందచేస్తున్నారు. 1802లో నెపోలియన్ బొనపార్టే ఈ అవార్డును నెలకొల్పారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును రోష్నీ మల్హోత్రాకు భారత్‌లో ఫ్రాన్స్ రాయబారి థియర్రీ మాథ్యూ అందచేశారు. ఢిల్లీలోని ఫ్రాన్స్ రెసిడెన్సీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఫ్రాన్స్ రిపబ్లిక్ అధ్యక్షుడి తరపున రోష్నీ మల్హోత్రాకు చెవలియర్ అవార్డును థియర్రీ మాథ్యూ అందించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించడం తాను గౌరవంగా భావిస్తున్నానని, భారత్ ఫ్రాన్స్ వ్యూహాత్మక సంబంధాలను ఇది ప్రతిబింబిస్తుందని రోష్నీ మల్హోత్రా పేర్కొన్నారు. ఫ్రాన్స్‌తో హెచ్‌సీఎల్ టెక్‌కు దీర్ఘకాలంగా సంబంధాలు ఉన్నాయని, ఫ్రాన్స్ తమకు వ్యూహాత్మక మార్కెట్ అని ఆమె వివరించారు. ఫ్రాన్స్‌లో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని, ఫ్రాన్స్ వ్యాపారాలను తమ సేవల ద్వారా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధించేందుకు తోడ్పాటు ఇస్తామని చెప్పారు.

# నాలుగేళ్లు దాటిన ఉద్యోగులకు స్థాన చలనం

- జూలై 9 నుంచి జూలై 12 వరకు బదిలీలకు దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా స్థాయి క్యాడర్ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ, పెండింగ్ కోర్టు కేసులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జులై-8(నినాదం న్యూస్):** నాలుగేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులందరికీ స్థాన చలనం తప్పదని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. కలెక్టరేట్ లో సోమవారం జిల్లా స్థాయి క్యాడర్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ , పెండింగ్ కోర్టు కేసులపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం బదిలీలకు అవకాశం ఇచ్చిందన్నారు. ఈ నెల 9 నుంచి 12 వరకు బదిలీల కోసం ఉద్యోగుల దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒకే చోట నాలుగేళ్లు సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలన్నారు. రెండేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒకే చోట నాలుగేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలన్నారు. బదిలీల ప్రక్రియ అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి క్యాడర్ పోస్టుల బదిలీ దరఖాస్తులను కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పరిశీలిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య ,పంచాయతీ రాజ్, ఖజానా, విద్య, సంక్షేమ, రెవెన్యూ, తదితర శాఖల్లో బదిలీల అంశంపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న కోర్టు కేసుల వివరాలు శనివారం వరకు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,జూలై 08 (నినాదం న్యూస్):**
దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివని అ ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమ ణ రావు స్పష్టం చేశారు.ఈ మేరకు సుల్తానాబా ద్ పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని రాజశేఖర్ రె డ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలి సి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పేద బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికిఎన్నోసం క్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి వారి ముఖంలో చిరునవ్వులు వెలిగించిన గొప్ప వ్యక్తి డాక్టర్.వై యస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.పేద ప్రజల కు ఉచితంగా వైద్యం అందాలనే దేశంతో ఆసు పత్రులను అభివృద్ధి చేస్తూ 108 ను ప్రవేశ పెట్టి న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.రై తులకు లక్ష రూపాయల రుణమాఫీతో పాటుఉ చితంగా విద్యుత్ అందించి రైతుల గుండెల్లో ని లిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తోపా టు కౌన్సిలర్లు,కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు తది తరులు ఉన్నారు.

## 'ప్రజావాణి'లో పాల్గొన్న కలెక్టర్ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జులై8(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు శ్యాం ప్రసాద్ లాల్, అరుణశ్రీ పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు విన్నవించిన సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు ఓపికగా విని పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చెరువు శిఖంలో అక్రమ నిర్మాణం

### -చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**మంథని జూలై (నినాదం న్యూస్):**
చెరువు శికం స్థలంలో ఎలాంటి గృహ నిర్మాణం అనుమతులు జారీ చేయకూడదని మంథని మండల ప్రజాపరిషత్ అధికారికి పోతారం గ్రామ వాసి వెంకటి వినతి పత్రం సమర్పించారు. సోమవారం మంథని పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ప్రజావాణి సందర్భంగా మండల ప్రజాపరిషత్ అధికారికి మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన వెంకటి, రామస్వామి గ్రామంలోని రి. నెం 738/2024 రిజిస్ట్రేషన్ రద్దు పరిచి, గ్రామానికి చెందిన చెరువు శిఖం స్థలంలో ఎలాంటి గృహ నిర్మాణం చేయకూడదని, వాటికి సంబంధించి అనుమతులు జారీ చేయరాదని వినతిపత్రం సమర్పించారు. మంథని మండలం నాగారం రెవెన్యూ గ్రామ సర్వేనెంబర్ 230 పోతారం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు శిఖం స్థలం కబ్జాకు గురి కాకుండా సంబంధిత శాఖ సిబ్బందితో సమగ్ర పర్యవేక్షణ జరిపించాలని వారు కోరారు.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి



**మంథని జూలై 8 (నినాదం న్యూస్):**
విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిన సంఘటన సోమవారం మంథని మండలం విలోచవరం గ్రామంలో చోటుచేసుకుంది. విలోచవరం గ్రామానికి చెందిన శనిగల రాజయ్యకు సంబంధించిన మేక మేత మేసే సమయంలో ప్రమాదవశత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్ కు తగలడంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిది. మృతి చెందిన మేక సుమారు రూ. 15, 000 విలువ ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## అనుమతి లేని బేకరీ పై చర్యలు తీసుకోవాలి



**మంథని జూలై 8 (నినాదం న్యూస్):**
అనుమతి లేని నిబంధనను పాటించని, పరిశుభ్రత లేని ప్రదేశంలో ఉన్న బేకరీ, స్వీట్ హౌస్ ల తయారు చేస్తున్న బట్టి పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ కి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సోమవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మాచిడి రవితేజ గౌడ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, ఎన్ ఎస్ యు ఐ డివిజన్ అధ్యక్షుడు కెక్కర్ల సందీప్, మాజీ వార్డు సభ్యులు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లైసెట్టి రాజు అదనపు కలెక్టర్ అరుణశ్రీని కలిసి మంథని పట్టణంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ చౌరస్తా వద్ద గల బేకరీ, స్వీట్ హౌస్ కనీస నియమ నిబంధనలు పాటించకుండా పరిశుభ్రత లేని స్థలంలో ఉన్నాయని వెంటనే వాటి పైన చర్య తీసుకోవాలని వారు కోరారు. కారా?నాలో తయారుచేయు బేకరీ పదార్థములు మంథని బేకరీ షాపులకు చుట్టుపక్క గ్రామాలకు కూడా సరఫరా చేస్తున్నారని, దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్

- టిపిసిసి ప్రచార కార్యదర్శి నాతరి స్వామి



**బెల్లంపల్లి జూలై 8 (నినాదం న్యూస్) :**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాతరి స్వామి అన్నారు. మెల్లమెల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతి వేడుకలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులకు ఉచిత విద్యుత్,పంటల రుణమాఫీ,ఆరోగ్యశ్రీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరకాలం నిలిచిపోయిన మహనీయుడు అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త,నాయకులు ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మల్లారపు చిన రాజం,టిపిసిసి రాష్ట్ర ఓబిసి సెల్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,రాష్ట్ర మహిళా నాయకురాలు రొడ్డ శారద,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బండి రాము,పట్టణ ఉపాధ్యక్షులు లెంకల శ్రీనివాస్,పలువురు కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,ఎస్సి సెల్,బిసి సెల్, మైనార్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ,సేవాధళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్‌లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**కాగజ్ నగర్ జులై 9 (నినాదం న్యూస్ ):**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్సార్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు వైయస్సార్ చిత్రపటానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ కోనేరు కృష్ణారావు పూలమాలవేసి నివాళు లర్పించారు. ముఖ్యమంత్రిగా వైయస్సార్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**మంథని టౌన్ జూలై 08 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోమవారం దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని లోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి 2004లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం చేసి ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం, ఫీజ్ రియింబర్స్మెంట్ ద్వారా ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ మస్కుల సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుదుదుల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు, నక్కశంకర్, పాపారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ పాల్గొన్నారు.

## ఎంసిపిఐయు మండల కార్యదర్శిగా సతీష్ నియామకం



**బెల్లంపల్లి జులై 8 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఆరెపల్లి సతీష్ కుమార్ ను బెల్లంపల్లి మండల కార్యదర్శిగా నియమించినట్లు ఎంసిపిఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ సోమవారం తెలిపారు.ఎంసిపిఐ యు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఆయనను మండల కార్యదర్శిగా ప్రకటించి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతు మండలంలో పార్టీ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.మండలంలోని ప్రజల సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెరిక శ్రీనివాస్,దుర్గం మొండి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో 1.25 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక

- వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి రూరల్, జులై 8( నినాదం న్యూస్):**
వన మహోత్సవం కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణంలో 1.25 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలో 24, 25 వార్డులో ఆయన సోమవారం పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో అవసరం ఉన్నచోట డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. వన మహోత్సవంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 27 లక్షలు, పెద్దపల్లి పట్టణంలో 1.25 లక్షల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత అందరిదన్నారు. చెట్ల వల్ల మానవాళికి ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నాటిన మొక్కలను విద్యార్థులు సంరక్షించాలన్నారు.పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఐదు ట్రాక్టర్లను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. పట్టణ ప్రగతి నిధులు రూ. 45,35,325 లతో కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వార్డు కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య ,కార్తీక్ ,మేనేజర్ శివప్రసాద్ ,ఏఈ సతీష్ పాల్గొన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## అమృత పిల్లల హాస్పిటల్‌ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, జూలై 08 (నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని పూసాల రోడ్ లో అమృత పిల్లల హాస్పిటల్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు,మున్సి పల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లుతో కలిసి ప్రారం భించారు.ఈ మేరకు సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్లో డాక్టర్.బి రాజు(పిల్ల ల డాక్టర్)నూతనంగా ఏర్పాటు చేసిన అమృత పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించడానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,ము న్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ము ఖ్య అతిథులుగా హాజరై,ప్రారంభించారు.ఈ సం దర్భంగా ఆసుపత్రి యాజమాన్యం అతిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణమే ధ్యేయం



**పెద్దపల్లి ప్రతినిధి, జులై 8 ( నినాదం న్యూస్ ):**
పెద్దపల్లి ప్రాంత రైతుల చిరకాల వాంఛగా ఉన్న పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తన ధ్యేయమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఎస్సారెస్పీ ఉన్నత అధికారులతో విజయ రమణారావు సోమవారం క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. 7.78 టీఎంసీల కెపాసిటితో నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవికొండ రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ద్వారా, గ్రావిటీ కెనాల్ ద్వారా కూడా నీటిని సరఫరా చేసేలా వారం రోజుల్లో ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాష్ రావు, జెఈ హరీష్, మోతె ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్ తో చర్చించారు. రిజర్వాయర్ మ్యాప్ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గనేతృత్వంలో పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామని విజయరమణ రావు అన్నారు.

## గంజాయి సరఫరా చేసిన వ్యక్తి అరెస్టు



**బెల్లంపల్లి జులై 8 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి టు టాన్ గంజాయి కేసులో నిందితుడైన మందమర్రి కి చెందిన నేరస్థుడు మక్కల గంగాధర్ కు గత కొద్దిరోజుల క్రితం రెండు కిలోల గంజాయి అమ్మిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్ తెలిపారు.బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ సోమవారం వివరాలు తెలిపారు.నిందితునికి 21కిలోల గంజాయి అమ్మిన మహారాష్ట్ర లోని చంద్రపూర్ పట్టణం బెంగాలీ క్యాంపుకు చెందిన విశ్వదేవ్ మిస్త్రే ను అరెస్టు చేసి అతని వద్ద 58గ్రాముల గంజాయి,2సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపర్చినట్లు సిఐ తెలిపారు.ఈ సమావేశంలో టూ టౌన్ ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్‌లోగా బియ్యం అప్పగించాలి



**పెద్దపల్లి ప్రతినిధి, జులై08( నినాదం న్యూస్ ):**
సెప్టెంబర్ లోగా సిఎంఆర్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సోమవారం ఆయన జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో 2019 నుంచి పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లు మొత్తం 10,187 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ పెండింగ్ ఉందన్నారు. దీనికి పెనాల్టీ కలుపుకొని మొత్తం 27,983 మెట్రిక్ ట న్నుల సీఎంఆర్ సెప్టెంబర్ లోపు డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సి.ఎం.ఆర్. డెలివరీ గడువు పెంపు ఉండదన్నారు. నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలన్నారు.పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# నీటిబొట్టు.. ముత్యం పొదిగినట్టు




నీటి బొట్టు ముత్యంలా మెరిసింది. వావ్ అనిపించేలా కనువిందు చేసింది. మంథని పట్టణంలోని తమ్మ చెరువులో సోమవారం ఉదయం వర్షం కురిసిన సమయంలో కనిపించిన ఆ దృశ్యం ఇదే.
కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్

# మావోయిస్టు మాజీ నేత హుస్సేన్ అపహరణ

- ఒక్కసారిగా ఉలిక్కి పడ్డ జమ్మికుంట - ఆందోళనలో కుటుంబ సభ్యులు క్షేమంగా విడిచిపెట్టాలని వినతి
- రామకృష్ణాపూర్ పోలీస్‌ల అదుపులో హుస్సేన్?




**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్) :** మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ హుస్సేన్ అలియాస్ రమాకాంత్ అలియాస్ శంకర్‌ను సోమవారం ఉదయం 5 గంటలకు జమ్మికుంట లోని తన నివాసం నుండి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హుస్సేన్ అన్న కొడుకు కోడలు మహమ్మద్ రబ్బాని హుస్సేన్ బి తెలిపిన వివరాల ప్రకారం, సోమ వారం ఉదయం సుమారు 5 గంటల ప్రాంతం లో మెరున్ కలర్ తవేరా వాహనంలో సుమారు ఐదుగురు వ్యక్తులు వచ్చి ఇంట్లో ఉన్న హుస్సేన్ ను బలవంతంగా తీసుకొని వెళ్ళినట్లు వారు తెలిపారు. వివరాలు అడగగా ఎలాంటి సమా చారం చెప్పకుండా మేము పోలీసులు అని మాత్రం చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు. హుస్సేన్‌కు ఎలాంటి హాని తలపెట్టకుండా విడిచిపెట్టాలని వారు ప్రాధేయ పడ్డారు. హుస్సేన్ ను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకు వెళ్లిన విషయం తెల వగానే జమ్మికుంట ఉలిక్కి పడింది ఇన్ని రోజులుగా ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో హుస్సేన్ కిడ్నాప్ విషయం తెలవడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు.

**జమ్మికుంటలో అసలు ఏం జరిగింది...** హుస్సేన్ కిడ్నాప్ జరగడానికి కారణాలు ఎవరికీ పూర్తిగా తెలియకపోయినా మంచిర్యాల జిల్లా పోలీసులు తీసుకువె ళ్లారని మాత్రం సమాచారం వచ్చింది. గతంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన హుస్సేన్ తన అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా జైలు జీవితం గడిపిన తర్వాత జమ్మి కుంటలోని తనకున్న చిన్న ఇంటిలో ఒక్కడే నివసిస్తున్నారు. గతంలోనే అతని భార్య ఎన్కౌం టర్లో చనిపోయిందని స్థానికంగా మాట్లాడు కుంటున్నారు. హుస్సేన్ కు పిల్లలు లేరని తన సోదరుల పిల్లలే తన పిల్లలుగా చూసుకుంటూ గత 15 సంవత్సరాలుగా జమ్మికుంటలో సాదాసీదా జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఒక్కసారిగా హుస్సేన్ ను పోలీసులు తీసుకువెళ్లడంతో స్థానికంగా సంచలనంగా మారింది. స్థానిక పోలీసులను వివరణ అడగగా మాకు ఎలాంటి సమాచారం లేదని వారు తెలిపారు.

**హుస్సేన్‌ను ప్రాణహాని లేకుండా విడిచిపెట్టాలి : పౌర హక్కుల నేతల డిమాండ్**

మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ హుస్సేన్ అలియాస్ రమాకాంత్ ను పోలీసులు బేషరతుగా విడిచి పెట్టాలని అతని ప్రాణాలకు ఎలాంటి అపాయం జరగకుండా ఆయనను క్షేమంగా ఇంటికి పంపించాలని పవరాకుల రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుస్సేన్ కిడ్నాప్ విషయం తెలవగానే స్థానికంగా గందరగోళం నెలకొంది చివరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆరోగ్యశ్రీ సృష్టికర్త, అభాగ్యుల ఆరోగ్య ప్రదాత డా.వైయస్ఆర్

## డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ డిసిసి అధ్యక్షులు మానకొండూర్ ఎంఎల్ఎ



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, డాక్టర్. వైయస్సార్ పిసిసి అధ్యక్షునిగా, ప్రతిపక్ష నేతగా పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సేవలు అందించడంతోపాటు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా విద్యార్థులకు చేయూత అందించడం, ముఖ్యమంత్రిగా మొట్టమొదటి సంతకం తోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిపోవడం, గొప్ప మానవతా వాదిగా అనారోగ్యలకు, అనాధలకు ఆపదలో ఉన్న వారందరికోసం ఆరోగ్యశ్రీ సంక్షేమ పథకాన్ని సృష్టించి ఆరోగ్య ప్రదాతగా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వై.యస్.ఆర్ జయంతి సందర్భంగా నేడు వారిని మరొకసారి స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించుకోవడం జరుగుతుందని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అనంతరం నగరంలోని పద్మనగర్ లో భవిత వృద్ధుల ఆశ్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారితో పాటు పలువురు నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పులి ఆంజనేయులు గౌడ్ కర్ర సత్య ప్రసన్న రెడ్డి మడుపు మోహన్ శ్రావణ్ నాయక్ ,చర్ల పద్మ, సమద్ నవాబ్, అహ్మద్ అలీ, పడిశెట్టి భూమయ్య, వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, కాము రెడ్డి రాంరెడ్డి, ముస్తాక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య నాగుల సతీష్, వంగల విద్యాసాగర్, కల్వల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా పార్కింగ్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఐ

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే - అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసిన వాహనదారులకు వార్నింగ్



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చిన రీతిగా తమ వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పట్టణ సీఐ వరగంటి రవి. పట్టణంలోని ప్రధాన రహదారులపై ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు పార్కింగ్ చేస్తూ ఇటు ప్రయాణికులకు అటు షాపు యజమానులకు ఇబ్బంది కలిగిస్తుండడం తో సోమవారం సిబ్బందిని పంపించి ట్రాఫిక్ సమస్య నుండి ప్రయాణికు లకు విముక్తి కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పార్కింగ్ విషయంలో ప్రజలు పోలీస్ డిపార్టుమెంటుతో సహకరించాలని దీనికి షాప్ యజమానులు కూడా సహకరిస్తూ ఎవరి షాపుల ముందు వారు సక్రమంగా పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసు కుంటే ఎవరికి ఇబ్బంది ఉండదని దీని ద్వారా ప్రయాణికులు తమ ప్రయాణాన్ని సులభంగా చేసుకుంటారని ఆయన సూచించారు. ముఖ్యంగా షాపుల ముందు ద్విచక్ర వాహనాలు ఆటో లు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేస్తూ ప్రజలను ప్రయాణి కులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కేసులు నమోదు చేసి భారీగా జరిమాన విధి స్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించి పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.




# కమల్ అంతటి నటుడిని చూడలేదు

## భారతీయుడు ప్రీ ఈవెంట్‌లో బ్రహ్మానందం



'భారతీయుడు 2' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొనడం తన అదృష్టమని నటుడు బ్రహ్మానందం అన్నారు. కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'భారతీయుడు 2' జులై 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం మాట్లాడుతూ కమల్ హాసన్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. కమల్ హాసన్ వయసు ఎంతో నాకు తెలీదు. నేను చదువుకునే రోజుల నుంచి ఆయన్ని చూస్తూనే ఉన్నా. 'సాగర సగమం' చాలాసార్లు చూశాను. అందులో ఆయన నటించిన విధానం చూస్తే ఆశ్చర్యమేసింది. కమల్ హాసన్ శరీరంలోని ప్రతిభాగం పరిధిమేరకు నటిస్తుంది. అలా చేయగల ఏకైక నటుడు ప్రపంచంలో కమల్ హాసన్ మాత్రమే. ఆయన గొప్ప నటుడని ప్రతిఒక్కరూ అని తీరాలి. ఇండస్ట్రీలో ఉన్న నటులంతా కమల్‌హాసన్ చేసిన పాత్రల్లాంటివి ఒక్కసారైనా చేస్తే బాగుండు అనుకుంటారు. ఆయన మేకప్ వేసుకోవడం కోసం ఒక్కోసారి 7గంటల సమయం తీసుకుంటారు. తన జీవితాన్ని ఇండస్ట్రీకి అంతలా అంకితమిచ్చారు. ఎప్పుడూ మేకప్, యాక్టింగ్ ఈ రెండింటి గురించే ఆలోచిస్తారు. ఆయన చేయని పాత్రలు లేవు. ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ముఖ్యంగా 'భారతీయుడు'లో ఆయన నటన అద్భుతం. భారతీయ సినీపరిశ్రమలో శంకర్ లాంటి ప్రతిభ ఉన్న దర్శకులు చాలా తక్కువ మంది ఉంటారు. ఈ చిత్రబృందంలోని వారితో నేను గతంలోనూ పని చేశానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉంది. కానీ, కమల్ హాసన్‌తో కూడా కలిసి పనిచేశాను అని చెప్పడానికి గర్వంగా ఉంది. ఆయన సినిమాలో మనం చేశాం అని కొన్ని దశాబ్దాల తర్వాత కూడా గుర్తుతెచ్చుకొని ఆనందిస్తాం అంటూ ప్రశంసలు కురిపించారు. తాను కాలేజీలో చదువుకొనే సమయంలో మిమిక్రీ చేసినట్లు బ్రహ్మానందం తెలిపారు. అందరూ ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లను ఇమిటేట్ చేస్తే తాను మాత్రం కమల్ హాసన్ వాయిస్‌ని మిమిక్రీ చేసేవాడినన్నారు. ఇటీవల శ్రుతిహాసన్ ఎదుట మిమిక్రీ చేస్తే 'నాన్నలానే మాట్లాడారు' అని చెప్పడంతో తనలో ఇంకా కాన్ఫిడెన్స్ పెరిగిందని తెలిపారు. స్టేజ్‌పై కమల్ హాసన్‌లా మాట్లాడి ఈ హాస్యబ్రహ్మ అందరినీ అలరించారు.

# ఓటీటీలోకి విజయ్ సేతుపతి యాక్షన్ థ్రిల్లర్..



విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నిథిలన్ స్వామినాథన్ తెరకెక్కించిన చిత్రం 'మహారాజ'. ఇటీవల విడుదలైన ఈ సినిమా అన్ని భాషల్లోనూ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 12 నుంచి ప్రసారం కానుంది. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు సంస్థ తెలిపింది. అనురాగ్ కశ్యప్ కీలకపాత్రలో కనిపించిన ఈ చిత్రంలో మమతా మోహన్‌దాస్, నటరాజ్, భారతీరాజా, అభిరామి తదితరులు నటించారు. విజయ్ సేతుపతి కెరీర్‌లో 50వ సినిమాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ యాక్షన్ థ్రిల్లర్ రూ.100 కోట్లు వసూలు చేసింది. ఆయన కెరీర్‌లోని హిట్ చిత్రాల వరుసలో చేరింది. కథేంటంటే: మహారాజా (విజయ్ సేతుపతి) ఓ బార్బర్. ఒక ప్రమాదంలో భార్యను పోగొట్టుకుంటాడు. అతనికంటూ మిగిలిన ఒకే తోడు కూతురు జ్యోతి. తను ఆ బిడ్డతోనే కలిసి సిటీకి దూరంగా ఉన్న ఓ ఇంట్లో జీవిస్తుంటాడు. మహారాజా ఓరోజు ఒంటి నిండా గాయాలతో పోలీస్‌స్టేషన్ గడప తొక్కుతాడు. ముగ్గురు అగంతకులు తన ఇంట్లోకి చొరబడి తనపై దాడి చేశారని.. ఈ క్రమంలోనే తమ బిడ్డ ప్రాణాల్ని కాపాడిన లక్ష్మిని ఎత్తుకెళ్లిపోయారని.. ఎలాగైనా సరే ఆ లక్ష్మిని వెతికి పెట్టమని పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. మరి మహారాజా చెప్పిన ఆ లక్ష్మి ఎవరు? అతని ఫిర్యాదును స్వీకరించడానికి పోలీసులు తొలుత ఎందుకు నిరాకరించారు? అసలు మహారాజాపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులెవరు? వాళ్లకు, అతనికి ఉన్న విరోధం ఏంటి? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి.



# సామజవరగమన హీరోయిన్‌కు సూపర్ ఛాన్స్?

'సామజవరగమన' సినిమాలో మంచి నటన కనబరచి తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందారు హీరోయిన్ రెబ్బా మౌనికా జాన్ . అయితే ఈ బ్యూటీకి తాజాగా ఓ సూపర్ చాన్స్ లభించిందట. రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ మూవీలోని ఓ కీలక పాత్రకు రెబ్బా మౌనికా జాన్ ను లోకేష్ కనగరాజ్ ఎంపిక చేశారని కోలీవుడ్ సమాచారం. రజనీకాంత్‌తో స్క్రీన్ స్పేస్ అంటే ఆమెకు కెరీర్ పరంగా ఓ సూపర్‌చాన్స్ కావొచ్చు. ప్రస్తుతం 'కూలీ' చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. రజనీకాంత్, శ్రుతీహాసన్ లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. సత్యరాజ్, మహేంద్రన్ ఇతర లీడ్ రోల్స్ చేస్తున్న ఈ సినిమాకు అనిర్యుద్ సంగీతం అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న 'కూలీ' వచ్చే ఏడాది విడుదల కానుంది.

# చారులతగా ఆకర్షిస్తున్న ఓజి హీరోయిన్




నేచురల్ స్టార్ నాని హీరోగా, వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో వస్తున్న సినిమా 'సరిపోదా శనివారం'. 'అంటే సుందరానికీ' తర్వాత ఈ నాని, వివేక్ నుంచి వస్తున్న రెండో చిత్రం ఇది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తున్నారు. సరిపోదా శనివారం సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. పాన్ ఇండియా చిత్రంగా వస్తున్న ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. డీవీవీ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై పాన్ ఇండియా మూవీగా డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి ఈ మూవీని నిర్మిస్తున్నారు. యాక్షన్-అడ్వెంచర్ గ తెరకెక్కుతున్న ఈ మూవీ లో ఎస్‌జే సూర్య, సాయికుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి హీరోయిన్ ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో ప్రియాంక మోహన్ చారులత అనే ఇన్నోసెంట్ కానిస్టేబుల్ గ కనిపిస్తోంది. ఖాకీ దుస్తులు ధరించి, భుజంపై బ్యాగ్‌తో అందమైన చిరునవ్వు ఆమె కనిపించింది. ఇక అలానే సినిమాలో ప్రియాంక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.. ఈ సినిమాకు మురళి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు.

నినాదం సినిమా




# కల్కి రికార్డు కలెక్షన్లు

## 900 కోట్లు దాటిన వసూళ్లు

ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తూ కాసుల వర్షాన్ని కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో ఈ మూవీ రూ.900 కోట్లకు (గ్రాస్) పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇప్పుడు మరో అరుదైన మైలురాయికి చేరువలో ఉంది. ఇదే హవా కొనసాగితే ఒకట్రెండు రోజుల్లో రూ.1000 కోట్లు మార్కును అందుకోవడం ఇక లాంఛనమే. అప్పుడు ఈ ఘనత సాధించిన ఏడో భారతీయ చిత్రంగా 'కల్కి' నిలుస్తుంది. మరోవైపు హిందీ ప్రేక్షకులు 'కల్కి' మూవీకి ఫిదా అవుతున్నారు. ప్రభాస్, అమితాబ్ యాక్షన్ సీక్వెన్స్, నాగ్ అశ్విన్ టేకింగ్, విజువల్ ఎఫెక్ట్స్ తదితర సన్నివేశాలు అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో బాలీవుడ్‌లో రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసిన మూవీగా 'కల్కి' నిలిచింది. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' తర్వాత హిందీలో రూ.200 కోట్లు వసూలు చేసిన మూవీ ఇదే కావడం గమనార్హం. ఇక ప్రభాస్ సినిమాల పరంగా చూస్తే ఇదే రెండో అత్యధిక గ్రాస్ వసూళ్లు సాధించిన చిత్రం. ఇక నార్త్ అమెరికాలో ఇప్పటివరకూ ఏ దక్షిణాది చిత్రమూ సాధించని అరుదైన ఫీట్‌ను కల్కి సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ 16 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు ట్రేడింగ్ వర్గాలు అంచనా వేశాయి. అంతేకాదు, బుక్ మై షోలో కోటికి పైగా టికెట్ల విక్రయమైన చిత్రంగానూ రికార్డు సృష్టించింది. అలాగే, హైదరాబాద్‌లోని ఎంబిఎం సినిమాస్‌లో అతి తక్కువ సమయంలో రూ.3కోట్లు కలెక్ట్ చేసిన చిత్రంగా కల్కి నిలిచింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741